

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 267 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 23, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# గుంతలు పడ్డ రోడ్లు గాండ్రిస్తున్నాయి







**ప్రధాన రోడ్లు పనికట్టుకున్నట్టుగా దెబ్బతిన్నాయి**

**నాణ్యమైన రోడ్లు వేయడం ఎప్పుడో మర్చిపోయారు**

**కాంట్రాక్టర్ల అవతారం ఎత్తుతున్న రాజకీయ నాయకులు**

**రోడ్డు రవాణా సంస్థ పట్టించుకోవడం మర్చిపోయింది**

**గుంతలు, గతుకులు, రంధ్రాలు,పగుళ్లు, ఎక్కడ చూసినా రోడ్లపై ఇదే తీరు**

**బురద రోడ్లన్నీ బాగుపరిచేది ఎన్నడు**

**హైవే రోడ్లొక్కటి సక్కగా ఉంటే సరిపోతుందా**

**వరద మత్తల్లకు కొట్టుకుపోయిన రోడ్ల సంగతి ఏంది**

**చితిలిపోయిన రోడ్లను సరి చేసేది ఉందా లేదా !**

**చాలా ప్రాంతాల్లో తెగిపోయిన వంతెనలు, బ్రిడ్జిలు : డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అధిక వర్షపాతం వలన రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిపోయిందని డాక్టర్ బరిగెల శివ గుర్తుకు చేశారు.అధిక భారంతో నెట్టుకొచ్చిన వర్షపు తుఫాను వరదల వల్ల రోడ్లన్నీ పగిలిపోయి గుంతలుగా ఏర్పడి కొన్నిచోట్ల బ్రిడ్జిలు వంతెనలు తెగిపోయాయన్నారు.ఏ గ్రామంలో చూసిన గుంతలు పడ్డ బురద రోడ్లతో ప్రయాణదారులు అవస్థలు పడుతున్నారన్నారు.ప్రధాన రోడ్లపై పెరిగిపోయిన ప్రయాణదారుల రోడ్ల చుట్టూత తవ్వకాల్లాగా గుంతలు పడ్డ రోడ్లపై వాహనాలు నడపలేక అగపాట్లు పడుతున్నారన్నారు.అసలే ఒకవైపు యువత నంబర్లు లేని వాహనాలను రోడ్లపై నడుపుతూ మీతి మీరిన వేగంతో వాహనాలు నడుపుతూ సాటి వాహనదారుల రవాణాలకు తీవ్ర అంతరాలను కలిగిస్తూ ఇబ్బందులను కలిగిస్తుండగా రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో రోడ్ల మరమ్మ తులు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తుండడం ఒకేత్తైతే రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్ల మున్సిపల్ శాఖల పరిధిలో

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## 25న తెలంగాణ కేబినేట్ భేటీ

**బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ**
**కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం**

హైదరాబాద్,ఆగస్ట్22(జై భీమ్ న్యూస్) :

తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు-గా తెలుస్తోంది.



## గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

హైదరాబాద్,ఆగస్ట్22(జై భీమ్ న్యూస్):

గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రాజెక్టులను పూర్తి చేయడం,రైతులకు న్యాయం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో ఆయన పర్యటించారు. అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీర్లగడ్డ తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో భూసేకరణకు రూ.25 కోట్లు- కేటాయించి నట్లు చెప్పారు. ఎన్‌జీటీ కేసుకు సంబంధించి ప్రభుత్వం రూ.10 కోట్లు- చెల్లించిందని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు నీరందిస్తామని పేర్కొన్నారు. రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలన్నారు.




## కెసిఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

**కెటిఆర్‌కు రాజకీయంగా మెచెర్టీ లేదు**
**మీడియా సమావేశంలో జగ్గారెడ్డి విమర్శలు**

2



## కేజ్రీవాల జైలులో ఉంటూ ప్రభుత్వాన్ని నడిపారు

**రేపు ఎవరైనా ఇలాగే చేస్తే ..ఎలా ?**

**అందుకే అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం**

2

**విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది**

**కేరళల పర్యటనలో హోంమంత్రి అమిత్ షా**



# గుంతలు పడ్డ రోడ్లు గాండ్రిస్తున్నాయి

మొదటి పేజీ తరువాయి

చెదిరిపోయిన రోడ్లను మురికి కాలువల అంతరాయాలను బాగు చేయుట కొరకు మున్సిపల్ శాఖల సిబ్బంది చూసి చూడనట్లు వదిలేస్తున్నారన్నారు. చివరకు చాలా చోట్ల యూత్ సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చెదిరిపోయిన రోడ్లను మోరీలను బాగు చేసుకుంటున్నారన్నారు. రవాణా శాఖ అధికారులు మున్సిపల్ శాఖ అధికారులు మున్సిపల్ శాఖల సిబ్బందులు నిర్వహించాల్సిన పనులను సామాన్య ప్రజలు నిర్వహిస్తూ యూత్ సంఘాలు నిర్వహిస్తూ ప్రజాసేవ కార్యక్రమంలో భాగంగా చెదిరిపోయిన రోడ్లను బాగు చేసుకుంటూ ప్రయాణికులకు ప్రజలకు రవాణా దారులకు సహకరిస్తున్నారన్నారు. హెవీ లోడ్స్ కలిగిన వాహనాలు రోడ్లపై ప్రయాణిస్తూ ఉండడం వల్ల నాణ్యత లేని రోడ్లన్నీ వర్షపాతంతో నానిపోవడం వలన రోడ్లు చితిలిపోతూ గుంతలు పడుతూ సామాన్య వాహనాల ప్రయాణికులకు ఎక్కువగా అంతరాయాలు కల్పిస్తున్నాయన్నారు. బురద రోడ్లన్నీ బాగు చేసేది ఎప్పుడు అంటూ గ్రామ స్థాయి ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. రవాణా శాఖ మంత్రుల జాడ ఎక్కడ అంటూ ప్రజలు అడుగుతున్నారన్నారు. హైవే రోడ్లన్నీ సరిగా ఉంటే సరిపోతుందా సామాన్య రోడ్ల సౌకర్యాలు గ్రామస్థాయి రోడ్ల సౌకర్యాలు మెరుగుపడేదెన్నడంటూ ప్రయాణదారులు ప్రశ్నిస్తున్నార న్నారు. వాహనదారులు పన్నుల రూపంలో చెల్లిస్తున్న సొమ్ము ఎటుపోతుందంటూ ప్రభుత్వాలపై ప్రజలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారన్నారు. రోడ్లన్నీ శిథిలమైపోతున్నప్పటికిని ఎవరు పట్టించుకోకపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. రోడ్ల మధ్యలో ఏర్పడుతున్న గుంతల వల్ల ప్రయాణికులకు జరుగుతున్న ఇబ్బందుల దృష్ట్యా అధికారులు రోడ్ల మార్గమధ్యలో బోర్డులు ఏర్పాటు చేస్తుండడంతో రాత్రి వేళలో ప్రయాణిస్తున్న వాహనదారులు నేరుగా వచ్చి వాటికి తగులుకుంటున్నారన్నారు. గుంతల్లో పడిపోతున్న ప్రజలను, వాహాణాదారులను, చావమంటూరా...రోడ్లను బాగుపరచాలని సోయి ఉండదా అంటూ అధికారులను నిలదీశారు. జిల్లా పరిషత్ కార్యాలయాలు పేరుకేనా అంటూ అడిగారు. నకిలీ గాళ్ళ విర్రవీగుడేమోగాని రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్ కార్యాలయాలను ఆర్ అండ్ బి కార్యాలయాల పేర్లు చెప్పుకొని కాంట్రాక్టర్ల అవతారమెత్తి నాసిరకం రోడ్లేసి వదిలేసారన్నారు. కేంద్ర ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయడం ఉత్తమటేనా అంటూ ప్రశ్నించారు. డ్రైనేజ్, మురికి నీరు రోడ్లపై చేరి దరిద్రాన్ని తయారు చేస్తున్నప్పటికిని మున్సిపాల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచిత్రంగాను, విడ్డూరంగాను ఉందన్నారు. ప్రజల గూడు పట్టించుకోని అధికారులు ప్రయాణికుల బాధలను పట్టించుకోని ప్రభుత్వ కార్యాలయాలు దేనికోసం అంటూ నిలదీశారు. ట్రాఫిక్ పోలీస్ అధికారులు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది నడిరోడ్లపై గుంతలను పూడ్చేస్తూ పోలీస్ అధికార పోలీస్ సిబ్బంది సేవలతో పాటు ప్రయాణాదారులను రక్షించడం కోసం వ్యక్తిగత స్వభావాన్ని ప్రజాసేవగా మార్చి పనులు చేస్తుండడం వాటన్నిటినీ కనులారా చూస్తున్న సంబంధిత శాఖల అధికారులకు ఎందుకు సోయి రావడం లేదన్నారు. చివరకు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తట్టా పారా చేత పట్టుకొని గుంతలు పడ్డ రోడ్లను బాగు చేస్తున్నారంటే వాళ్ల సేవలకు చేతులెత్తి మొక్కలన్నారు. అర్ధరాత్రి రోడ్ల మధ్య ఏర్పరుచుతున్న బోర్డుల వల్ల వాహనదారులకు ఇబ్బంది జరగకుండా ట్రాఫిక్ సిబ్బందిని కాపలాగా ఉంచుతూ రాత్రంతా రవాణా సౌకర్యాలను కాపాడుతున్నారన్నారు. దారి మళ్లించబోయి పడిపోతున్న వాహనదారులను కాపాడడం కోసం ప్రమాదాలు సంభవిస్తున్న రోడ్ల పక్కన వార్నింగ్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. నెంబర్లు లేకుండా నడిపించబడుతున్న వాహనాలపై చర్యలు చేపట్టాలన్నారు. ప్రయాణికులు వాహనదారులు చెల్లిస్తున్న పన్నులు వేల కోట్ల రూపాయలు కేంద్రానికి మళ్ళించబడుతున్నప్పుడు అంతే స్థాయిలో రాష్ట్ర రవాణా శాఖ మెరుగుపరచుకోవడం కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాల్సిన కేంద్రం ప్రతిసారి తక్కువ నిధులు కేటాయిస్తూ రాష్ట్రాన్ని చిన్నచూపు చూస్తుందన్నారు. సీసీ రోడ్ల నిర్మాణాలలో భారీ కుంభకోణాలు జరిగినట్లు అక్రమాలను వెలుగులోకి వస్తుండగా అంచనాలకు మించి టెండర్లకు మించి బిల్లులు పెట్టుకొని అట్టి బిల్స్ అన్ని మంజూరు చేసుకొనుటకు సంబంధిత శాఖల అధికారులపై విపరీతమైన రాజకీయ ఒత్తిళ్లు చేస్తున్నారన్నారు. ఎక్కడ సిసి రోడ్లు నిర్మించబడిన చుట్టుపక్కల కాలనీలలోని ప్రధానమైన వ్యక్తుల వాంగ్మూలాలను తీసుకుంటూ రోడ్లపై ప్రజల అభిప్రాయాలను సేకరించాకే నిధులు విడుదల చేయాలన్నారు. గుంతలు పడ్డ రోడ్లను తక్షణమే బాగుచేసి ప్రభుత్వాలు చర్యలు చేపట్టకపోతే ప్రజల ప్రాణాలకు పెను ప్రమాదాలు సంభవించే ఆస్కారాలున్నాయన్నారు. కేంద్రం నిధుల మాటేమో గానీ రోడ్లన్నీ హస్తావ్యస్తంగా మారిపోతున్నాయన్నారు. ప్రజలపై పగలు తీర్చుకుంటూ నాయకులపై అక్రమ కేసులు పెడుతూ దేశ పాలన కొనసాగిస్తున్న బిజెపి తెలుగు రాష్ట్రాలకు కేటాయిస్తున్న నిధులలో తెలంగాణ ఒక న్యాయం ఆంధ్రకు మరో న్యాయాన్ని కనపరుస్తూ తెలంగాణపై కపట ప్రేమను చూపిస్తుందన్నారు. తెలంగాణ ప్రాంతంలో రూపించబడుతున్న ప్రధాన రహదారుల రోడ్లన్నీ స్థానికేతులైన కాంట్రాక్టర్లే లాగేసుకుంటున్నారన్నారు. గ్రామస్థాయి రోడ్లన్నీ గందరగోళంలో పడి ప్రజలను అస్తవ్యస్తం చేస్తుండగా గ్రామస్థాయి రోడ్లన్నీ ఒకేసారి బాగుపరిచే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టి నూతన రోడ్ల నిర్మించాలన్నారు. అధికార వ్యవస్థ నిజాయితీని పాటిస్తూ సిసి రోడ్ల నిర్మాణాన్ని గాని ఇతర రోడ్ల నిర్మాణాలు గానీ పకడ్బందీగా నిర్మించి ప్రజా సొమ్మును దుర్వినియోగం కాకుండా కాపాడాలన్నారు. అన్నిటికి మించి గుంతలు పడ్డ రోడ్లపై వాహనాలు నడుపుతున్న వ్యక్తులు ఎగిరి కింద పడే పరిస్థితులో ఎవ్వరి ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు వర్షపాతానికి చెదిరిపోయిన రోడ్లను బాగు చేయడం కోసం అధికార యంత్రాంగాన్ని ఉరకలు పెట్టించాలన్నారు. ప్రయాణికులను ప్రమాదాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాధికారులది, జిల్లా అధికార యంత్రాంగంతో పాటు ప్రభుత్వాలదేనన్నారు. ట్రాఫిక్ పోలీస్ అధికారులు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది చేస్తున్న సహాయక చర్యలలో కనీసం సగమైన చేసి ప్రజాప్రతినిధులు నిజాయితీని కనపరచుకోవాలన్నారు. రోడ్ల నిర్మాణం సహాయక చర్యలు చేపడతారా గాలికి వదిలేస్తారా చెప్పండి అంటూ నిలదీశారు. మున్సిపల్ శాఖల అధికారులు అన్నీ చూస్తూ కూడా చూడనట్టుగా వ్యవహరించొద్దన్నారు. ప్రభుత్వాలు ప్రభుత్వాధికారులకు పట్టింపు లేనప్పుడు సామాన్యులు మాత్రం ఏం చేయగలరన్నారు. ప్రభుత్వమే పెద్దదిక్కుగా బాధ్యతలు తీసుకొని కావాల్సిన నిధులు కేటాయించి రోడ్లు నిర్మించాలని కోరినారు.

# కేజ్రీవాల జైలులో ఉంటూ ప్రభుత్వాన్ని నడిపారు

**రేపు ఎవరైనా ఇలాగే చేస్తే ..ఎలా ?**
**అందుకే అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం**
**విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది**
**కేరళల పర్యటనలో హోంమంత్రి అమిత్ షా**

**తిరువనంతపురం,ఆగస్ట్22(జై భీమ్ న్యూస్):**

తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును తీసుకు రావడాన్ని హోంమంత్రి అమిత్ షా సమర్థించారు. అవినీతి తదితర ఆరోపణల్లో జైలుకు వెళ్లినా పదవులు పట్టుకుని వేళ్లాడడం వల్లనే ఈ బిల్లు ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్య్రం పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజ్రీవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణం లో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో ఢిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజ్రీవాల్ అరెస్టయిన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు- నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు. కొచ్చిలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన తన ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీని, ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని తీవ్ర ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉంటూ సుదర్శన్ రెడ్డి వామపక్ష తీవ్రవాదానికి అనుకూలంగా తీర్పులు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాల ఒత్తిడితో సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసిందని అన్నారు. ఆయన అభ్యర్థిగా ఎంపిక చేయడంతో కేరళలో కాంగ్రెస్ విజయానికి మిగిలి ఉన్న అవకాశం కూడా చేజారిపోయిందని విమర్శించారు. వామపక్ష తీవ్రవాదానికి సహాయం చేయడానికి సల్వా జుడుం లాంటి వారికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చిన వ్యక్తి ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి అని అన్నారు. ఆ రోజు ఆయన అలాంటి నిర్ణయం తీసుకోకపోతే 2020 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమై ఉండేదని పేర్కొన్నారు. వామపక్షాల ఒత్తిడితోనే కాంగ్రెస్ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి ఎంపిక చేసిందని ఆరోపించారు. ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో అనేక ప్రసిద్ధమైన తీర్పులు ఇచ్చారు. వాటిలో సల్వా జుడుం కేసు చాలా ముఖ్యమైనది. 2011లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి, జస్టిస్ ఎస్ఎస్ నిజ్జర్లతో కూడిన ధర్మాసనం సల్వా జుడుంను రద్దు చేసింది. సల్వా జుడుం అనేది.. కొంతమంది గిరిజన యువకులు మావోల తిరుగుబాటును ఎదుర్కోవడానికి ఏర్పాటయ్యింది.



# సూపర్ సిక్స్ అంటూ ప్రచారార్భాటం

**రాష్ట్రంలో పడకేసిన వ్యవసాయ శాఖ**
**రైతులకు యూరియా అందక ఆందోళన**
**మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శలు**

**నెల్లూరు,ఆగస్ట్22(జై భీమ్ న్యూస్):**

కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని గాలికి వదిలేసిందని వైసీపీ నేత, మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు సెట్టింగులు వేయించుకుని మాటలు చెప్పటం తప్ప రైతులకు చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబుకు పక్కవాళ్ళ పథకాలు కాపీ కొట్టటం తప్ప కొత్త పథకాలు ఇవ్వటం తెలియదని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్న చంద్రబాబు.. గత ప్రభుత్వ హయాంలో రైతుల కోసం ప్రణాళికాబద్ధంగా పని చేసిన జగన్.. లాభనష్టాలు బేరీజు వేసుకోకుండా రైతుల కోసం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం.. రైతులకు అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మాపై తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. రైతు వేషం వేసి ఒక సెట్టింగ్ క్రియేట్ చేసి మాట్లాడటం.. నాలుగు అబద్ధాలు చెప్పి రావటం తప్ప, ఇంకా ఏం చేయడం లేదన్నారు. తన లాభం తప్ప రైతులను చంద్రబాబు పట్టించుకోడు అని వైసీపీ నేత కాకాణి విమర్శించారు. రాష్ట్రంలో అసలు వ్యవసాయ శాఖ పని చేస్తుందా?.. ఒక్క పంటకు కూడా గిట్టుబాటు- ధరలు లేవు.. అతివృష్టి, అనావృష్టితో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.. పంటలు దెబ్బతిన్న చోట్ల కనీసం సమీక్షలు కూడా నిర్వహించటం లేదు.. అన్నదాతల గురించి ఆలోచించని దుర్మార్గమైన ప్రభుత్వం అని పేరు తెచ్చుకున్నారు.. చంద్రబాబు ప్రభుత్వంలో దోచుకోవడానికి మాత్రమే కూటమి నేతలు ఉన్నారు.. యూరియా పక్కదారి పడుతుందని వాళ్ల పత్రికల్లోనే వార్తలు రాశారని కాకాణి గుర్తు చేశారు. ఇక, బూస్టర్ డోస్ యూరియా రైతులకు అందకపోతే పంటలు కూడా పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని కాకాణి అన్నారు. బ్లాక్ మార్కెట్ లో బస్తాకు 200 రూపాయలకు పైగా వసూలు చేస్తున్నారు.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్బీకే లా ద్వారా రైతులను అండగా ఉన్నాం.. రైతులు యూరియా విషయంలో ఏమీ చేయలేక వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుంది.. యూరియా మొత్తం ముడుపులు తీసుకుని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి రైతులను ముంచారని ఆరోపించారు. ఇవాళ రైతులు యూరియా దొరక్క ఎండనక, వాననకా యూరియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తుంది.. ఎరువుల సమృద్ధిగా ఉన్నాయని ఒకసారి చెప్తారు.. మరోసారి కొరత ఉందని ఒప్పుకుంటారు.. మీరు అసలు ఎరువులు ఏ హోల్ సేలర్ ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల్ని వ్యాపారులు దోచుకుంటుంటే మీరు తీసుకున్న చర్యలు ఏవి? అని గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పౌష్టిక ఆహారమే కరువా

**ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్**



**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

రంగారెడ్డి జిల్లా ప్రొద్దుటూరు గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, పాఠశాలల్లో ఎదురవుతున్న సమస్యలను నిశితంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు లేకపోవడంతో పాటు పరిసరాలు గడ్డితో నిండిపోవడం వల్ల వర్షాకాలంలో పాములు, కీటకాలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత పాఠశాలలో బాలుర కోసం ప్రత్యేక బాత్రూమ్ లేకపోవడం, ప్లే గ్రౌండ్‌లో వర్షపు నీరు నిల్వ కావడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయుల బదిలీల విషయంలో ఎంఈఓ ఇష్టానుసారం వ్యవహరిస్తూ, ఎటువంటి అధికారిక బదిలీ ఆర్డర్లు లేకుండా ఒక పాఠశాల నుంచి మరొక పాఠశాలకు ఉపాధ్యాయులను పంపించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు పాఠశాలలో బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుని తిరిగి తమ పాఠశాలకు పంపాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం లోపం ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. “అక్షయపాత్ర రాకముందు విద్యార్థులకు వారంలో రెండు గుడ్లు, ఒక అరటిపండు అందించేవారు. ఇప్పుడు అవి ఇవ్వడం మానేశారు. విద్యార్థుల ఆరోగ్యం కోసం అధికారులు పౌష్టికాహారం అందించే దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలి” అని ఆయన డిమాండ్ చేశారు.

# కెసిఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

**కెటిఆర్‌కు రాజకీయంగా మెచెర్టీ లేదు**
**మీడియా సమావేశంలో జగ్గారెడ్డి విమర్శలు**

**హైదరాబాద్,ఆగస్ట్22(జై భీమ్ న్యూస్):**

కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ రాలేదని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి మరోసారి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ- రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ దీక్ష.. కాంగ్రెస్ పార్టీ చేసిన డిజైన్ అని అభివర్ణించారు. కేసీఆర్ జాక్‌పాట్ కొట్టాడు. కానీ మా వాళ్ళు కొట్ట లేక పోయారన్నారు. అన్నం లేకుండా కేసీఆర్ ఉండగలడా? అంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన కేటీ-ఆర్ నోరు జారుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో కేటీఆర్ అమ్మమ్మ, తాతయ్య ఉండి ఉంటే.. అతడి చెంపపై కొట్టేవారన్నారు. కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులని ఎద్దేవా చేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిజ్ఞానం కేటీ-ఆర్‌కి ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటు-ంబానికి క్యారెక్టర్ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వక పోతే మీరెవరో ప్రజలకు కూడా తెలియక పోయేదని వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీకు చిల్లర పార్టీ అయిందా? అంటూ కేటీ-ఆర్‌పై నిప్పులు చెరిగారు. నీ కుటు-ంబమంతా.. సోనియా గాంధీ ఇంటికి వెళ్లినప్పుడు చిల్లర పార్టీ అనిపించ లేదా? అంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి చురకలం టించారు. కేసీఆర్ కుటుంబం.. రాజకీయంగా వెలుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీనే అని ఆయన వివరించారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్నికేటీ-ఆర్ అప్పుడే మర్చిపోయాడా? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ రాజకీయ పాఠాలు నేర్చుకున్నది కాంగ్రెస్ పార్టీ నుంచే కదా అని ఆయన వివరించారు. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అయితే మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాస్ అయినట్టేనంటూ కేటీ-ఆర్ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలంటూ కేటీ-ఆర్‌కు ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తారా? అవకాశవాద రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటూ ఈ సందర్భంగా కేసీఆర్, కేటీ-ఆర్ వైఖరులను టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎండగట్టారు.

# పవన్‌తో అటవీ సిబ్బంది భేటీ

**అమరావతి,ఆగస్ట్22(జై భీమ్ న్యూస్):**

శ్రీశైలంలో టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలిసి... ఫారెస్ట్ సిబ్బందిని అర్ధరాత్రి కార్లలో తిప్పుతూ చిత్రహింసలకు గురి చేయటం కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్.. ఎమ్మెల్యే బుడ్డాపై కేసు నమోదు చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. శుక్రవారం అటవీశాఖ మంత్రి అయిన పవన్ కళ్యాణ్ ను కలిసి తమ గోడు విన్నవించుకున్నారు ఫారెస్ట్ సిబ్బంది. ఇదిలా ఉండగా.. ఈ కేసులో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఏ2 గా చేర్చి.. జనసేన నేత అశోక్ రౌత్ ను ఏ1 గా చేర్చడం హాట్ టాపిక్ గా మారింది. ఇద్దరిపైనా బెయిలబుల్ కేసులు పెట్టడం గమనార్హం. అయితే.. టీ-డీపీ ఎమ్మెల్యేను తప్పించేందుకే ఈ కేసులో ఏ2 గా చేర్చారని, తమ పార్టీ నేతను ఏ1 గా చేర్చారని ఆరోపిస్తున్నారు జనసేన శ్రేణులు.

# పాలకుర్తి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన డిసిపి



**పాలకుర్తి. జై భీమ్ న్యూస్**

జనగామ జిల్లా పాలకుర్తి మండలం వార్షిక తనిఖీల్లో భాగంగా పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను డీసీపీ రాజమహేంద్ర నాయక్ శుక్రవారం సందర్శించారు పోలీస్ రికార్డులను స్టేషన్ పరిసరాలను పరిశీలించారు కేసులకు సంబంధించిన ఫైలను పరిశీలించిన డీసీపీ రాజమహేంద్ర నాయక్ అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడారు పోలీస్ సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ ఫిర్యాదులను తక్షణమే స్పందించి హాయ్ సహకారాలు అందించాలన్నారు అదేవిధంగా నేరస్తులను పట్ల కఠినంగా ఉండాలన్నారు వచ్చే గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు సిబ్బందికి తగు సూచనలు చేసి ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను గార్డెన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నరసయ్య సిఐ జానకిరామ్ రెడ్డి ఎస్సై పవన్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పనులు ప్రారంభం కొత్త పనులకు శంకుస్థాపనలు భూమి పూజలు, పనుల జాతర 2025



**జై భీమ్ న్యూస్ వరంగల్**

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా "పనుల జాతర 2025" కార్యక్రమం చేపట్టామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పనుల జాతర – 2025 (పనుల ప్రారంభోత్సవం కొత్తగా ప్రారంభించే పనులకు భూమిపూజ కార్యక్రమం) లో భాగంగా సంగెం మండలం ఎల్గూర్ రంగంపేట గ్రామంలో ఎల్గూర్ రంగంపేట మరియు ముమ్మడివరం గ్రామాల గ్రామపంచాయతీ భవనములకు శంకుస్థాపన కాట్రపల్లి గ్రామంలో అంగన్ వాడి భవనమునకు శంకుస్థాపన కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం పంచాయతీ కార్మికులకు, ఉపాధి హామీ కూలీలకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి సీతక్క పనుల జాతర ద్వారా "పనుల జాతర 2025" కార్యక్రమం చేపట్టామని అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ద్వారానే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకోసం ప్రతి గ్రామంలో అవసరమైన పనులను ప్రాధాన్యతగా గుర్తించి, వాటి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కొత్త దిశగా సాగుతుంది అని ప్రజలకు అవసరమైన ప్రతి పని పూర్తి అయ్యే వరకు కృషి చేస్తాం" అని తెలిపారు.గత ప్రభుత్వంలో శిలాఫలకాలికే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం అన్నారు.

## లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి

**హైదరాబాద్,ఆగస్ట్22(జై భీమ్ న్యూస్):**

పుట్టిన రోజు నాడే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడు ఘటనపై జస్టిస్ నగేష్ బీమాపాక ఉద్వేగ భరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన తొమ్మిదేళ్ల బాలుడు తలకొరివి పెట్టడం తనను తీవ్రంగా కలచి వేసిందని జస్టిస్ నగేష్ భావోద్వేగానికి గురయ్యారు. విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపుకుంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులు ఎవరని జస్టిస్ నగేష్ బీమాపాక ప్రశ్నించారు. ఈ ఘటనతో ప్రతి హృదయం పగిలిపోయిందని.. అందరం బాధ్యులమేనని జస్టిస్ నగేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో సమాజం సిగ్గుతో తలదించుకోవాలని జస్టిస్ బీమాపాక నగేష్ చెప్పుకొచ్చారు. నెట్‌వర్క్ కేబుల్ వైర్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తర్వాత హైదరాబాద్‌లోని పలు ఏరియాల్లో కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు కట్ చేశారు. వైర్లకు తిరిగి కనెక్షన్ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని ఎయిర్టెల్ సంస్థ కోరింది. అయితే, ఎయిర్టెల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. లైసెన్సు తీసుకున్న కేబుల్స్ తప్ప ఏవీ ఉంచవద్దని జస్టిస్ నగేష్ బీమాపాక ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నాగేష్ బీమాపాక సీరియస్ అయ్యారు. రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటనను ఈ సందర్భంగా జడ్జి ప్రస్తావించారు. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.

## బిజెపికి బీ టీమ్‌గా వైసిపి

విజయవాడ : బిజెపికి వైసిపి పార్టీ బిటీమ్ అని నిజ నిర్ధారణ జరిగిందని ఎపి పిసిసి అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. బిజెపి ముందు వైసిపి ముసుగు మళ్లీ తొలగించిందని అన్నారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ..ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డియే అభ్యర్థికి మద్ధతుతో మరోసారి తేటతెల్లమైందని, రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది కూడా నరేంద్ర మోడీ పక్షమే తేలిందని ఎద్దేవా చేశారు. అవినీతి కేసులకు భయపడి బిజెపికి వైసిపి మళ్లీ దాసోహం అంటోందని మండిపడ్డారు. ఓటు చోరితో రాజ్యాంగం ఖూనీ అయ్యేది వైసిపికి కనిపించడం లేదా? అని విమర్శించారు.

# సైన్స్ కాంగ్రెస్ చక్కని ప్రతిభను మెరుగుపరిచింది





**పరిజ్ఞానాన్ని చూడ చక్కగా చాటిచెప్పింది**
**ఆరంభం నుండి ముగింపు వరకు అన్ని కార్యక్రమాలు సక్రమంగా సాగాయి**
**కేయూ లో సైన్స్ కాంగ్రెస్ నిర్వహణ మరో అద్భుతం**
**కేయూ వీసీ ఆచార్య ప్రతాప్ రెడ్డిని కలిసిన జై భీమ్ స్టాఫ్ రిపోర్టర్ బండారి సుమన్**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:**

ప్రతిష్టాత్మక విలువలకు ప్రతిరూపమైన స్వభావాన్ని కనపరుస్తూ వ్యక్తిగత అభివృద్ధిపై ఏ మాత్రం దృష్టి పెట్టకుండా కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్న వీసీ ఆచార్య ప్రతాపరెడ్డిని జై భీమ్ పత్రిక హన్మకొండ స్టాఫ్ రిపోర్టర్ బండారి.సుమన్ వీసి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.సైన్స్ కాంగ్రెస్ 2025 నిర్వహించడం కోసం కాకతీయ విశ్వవిద్యాలయం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని దానిని దిగ్విజయం చేయడంతో యూనివర్సిటీ పేరు ప్రఖ్యాతలు అకాడమీ సమర్థత ఖండంతరాలు దాటిందని, ముందు ముందు ఇలాంటి కాన్ఫరెన్స్లు,కాన్వకేషన్లు, సెమినార్లు పరిశోధక ప్రాజెక్టులు ఉన్నతంగా చేపట్టాలని సంభాషించినట్లు తెలిపారు. సైన్స్ కాంగ్రెస్ విజయవంతం కావడానికి వీసి ఆచార్య ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య రామ్ చంద్రం, సైన్స్ కాంగ్రెస్ కన్వీనర్ బైరీ వెంకట్రాంరెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ ఆచార్య మనోహర్,కేయూ సీనియర్ ఆచార్యులు, ఆచార్య మల్లారెడ్డి, యూజిసి కోఆర్డినేటర్ ఆచార్య మల్లికార్జున్ రెడ్డి,కేయూ దూరవిద్య సంచాలకులు ఆచార్య సురేష్ లాల్, కేయూ డెవలప్మెంట్ అధికారి ఆచార్య వాసుదేవ రెడ్డి,పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ట రాజేందర్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ,ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జ్యోతి.పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నరసింహ చారి.ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కృష్ణవేణి,ఫార్మసీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య ప్రసాద్,ఇతర అధికార సిబ్బంది,ఆచార్య సిబ్బంది విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘాల , అహర్నిశలు శ్రమిస్తూ కృషి చేశారని తెలియజేశారు.సమిష్టి కృషి ఫలితం ఎంత అద్భుతంగా ఉంటుందో సైన్స్ కాంగ్రెస్ నిర్వహణ ద్వారా నిరూపితమైందని వెల్లడించారు.క్రమశిక్షణతో కూడిన నిర్వహణ,సైన్స్ పరిజ్ఞానం పట్ల విద్యార్థులకు ముఖాముఖి అవగాహన,పేపర్ ప్రజెంటేషన్స్,వ్యక్తుల సందేశాలు,అన్నిటితో కలిపి హొరెత్తిన సైన్స్ కాంగ్రెస్ ను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి సైన్స్ కాంగ్రెస్ కన్వీనర్ ఆచార్య బైరి వెంకటరామిరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పరిగి అడ్డా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య డిమాండ్**



**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లాలోని పరిగి పట్టణంలో అడ్డా కార్మికులు సమస్యల పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరిగి పట్టణంలో అనేక సంవత్సరాలుగా అనేక వందల మంది గ్రామీణ ప్రాంతాల నుండి పనికొరకు పరిగి అడ్డాపైకి వచ్చి, అక్కడి నుండి వివిధ రకాల పనులు చేయడానికి లేబర్ అడ్డా దగ్గరికి వస్తున్నారు. వందల మంది కార్మికులు రోజు అనేక వివిధ రకాల పనులు చేయడం వల్ల ప్రభుత్వానికి టాక్స్ రూపంలో లక్షల రూపాయలు ఆదాయం వస్తున్న, ప్రభుత్వము మరియు పరిగి మునిసిపల్ అధికారులు అడ్డ కార్మికులను, వారి సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు. కార్మికుల అడ్డా దగ్గర కనీసం మహిళా కార్మికులకు మూత్రశాలలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే పరిగి మున్సిపల్ కమిషనర్ స్పందించి, పరిగి లేబర్ అడ్డా దగ్గర మూత్రశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. త్రాగునీరు ఏర్పాటు చేయాలని, అడ్డపై కార్మికులు కూర్చోవడానికి సౌకర్యాలు కల్పించాలని, కార్మికుల నూతనంగా అడ్డాను చూపించాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. కొంతమంది మహిళలను పనులు తీసుకుపోయి అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అనేకమంది కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ నమోదు చేసుకోలేదు. అందుకని తక్షణమే జిల్లా లేబర్ అధికారులు స్పందించి ప్రతిభన నిర్మాణ కార్మికునికి ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తక్షణమే అడ్డా కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని విచ్చరించారు. అనంతరము నూతన అడ్డ కార్మికుల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం. డి హబీబ్, ఎహ్. సత్యయ్య, రఘురామ్, కార్మికులు రమేష్, బాబాయ్య, నర్సిములు, శ్రీను, జగదీష్, లక్ష్మి, అనిత, లక్ష్మితదితరులు పాల్గొన్నారు.






## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర క్రమశిక్షణ చైర్మన్ మార్తినేని ధర్మారావు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు మాదాసు ప్రణయ్ అధ్యక్షతన మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆఫీస్ ఎదురుగా రైతుల సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర క్రమశిక్షణ చైర్మన్ మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెను ఎక్కిన తర్వాత అట్టి హామీలను విస్మరించడం జరిగినదని ముఖ్యంగా రైతులకు సంబంధించిన భూములకు భూభారతిలో భాగంగా సాధాబైనాను ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలు ఆగస్టు 15 తారీకు అందజేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు సాదా బైనామా సంబంధించిన విధివిధానాలను రూపొందించలేదని విమర్శించారు.మండలంలో సాదా బైనమా దరఖాస్తులు 3800 రాగా నీటి వరకు ఒక్క దరఖాస్తు కూడా పరిష్కరించకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.రైతులకు సంబంధించి గత యాసింగిలో సన్నవడ్లకు సంబంధించిన బోనస్ డబ్బులను నాలుగు నెలలు గడుస్తున్న ఇంతవరకు రైతులకు బోనస్ డబ్బులు జమ చేయలేదని, పెట్టుబడి సహాయము పంట పెట్టుబడి సహాయం కింద రైతులకు ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తానని నమ్మబలికి చేతకాని ఈ ప్రభుత్వం అట్టి పథకాన్ని ఎన్నికల పథకంగా మార్చి అభాసపాలు అయ్యారని విమర్శించారు.అలాగే ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు కుటుంబం ప్రామాణికంగా తీసుకొని దాదాపు సగం మంది రైతులకు రుణమాఫీ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని వెంటనే ప్రతి రైతుకు తప్పకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో వర్షాభావం కారణంగా నేటి వరకు చెరువులు నిండని కారణంగా రానున్న రోజుల్లో కరువు పరిస్థితులు ఏర్పడే సమస్య ఉంది కాబట్టి కెనాల్ లను పూర్తిగా తీసి ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసి మండలంలోని అన్ని గ్రామాల చెరువులను త్వరగా నింపాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ తరఫున మేమే వెళ్లి ధర్మసాగర్ వద్ద గేట్లు తెరిచి నీటిని వదులుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, తక్కలపల్లి రాజేశ్వరరావు, నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి,, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి పొన్నాల రాజు, మడ్డి రవితేజ, సీనియర్ నాయకులు శ్రీరాంభూపాల్రావు,, మజ్జిగ జైపాల్, పెండ్లి తిరుపతి ఆడెపు భాస్కర్, ఆడేపువిక్రమ్, లలిత వెంకట్ నారాయణ, రాజేష్, ఆనందం, రాజారెడ్డి, ఆగారెడ్డి, మహేష్ గౌడ్, నరసింహ గౌడ్, కిషన్, రవీందర్ రెడ్డి, నరసయ్య,అనిల్, నవీన్, వెంకటేష్, సాగర్, శంకర్, విజయ్, ప్రభాకర్ పటేల్, మధు,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబికి చిక్కిన జాయింట్ సబ్ రిజిస్ట్రార్

కరీంనగర్,ఆగస్ట్22(జై భీమ్ న్యూస్): జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి ఎసిబి వలకు చిక్కారు.వివరాలలోకి వెళితే.. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం ఒక బాధితుడి నుంచి రూ.5 వేలు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ డిమాండ్ చేశాడు. అయితే, లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అధికారులు శుక్రవారం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ లంచం డబ్బులు స్వీకరిస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు–కున్నారు. తదుపరి విచారణ కోసం అతనిని కరీంనగర్ కోర్టుకు తరలించనున్నట్లు– ఎసిబి డిఎస్పి మధు తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# నేషనల్ హైవేల సర్వీసు రోడ్ల పనులు పూర్తి చేయాలి





**జై భీమ్ న్యూస్ న్యూఢిల్లీ**

నేషనల్ హైవే-163లో సర్వీస్ రోడ్ల పనులు పూర్తి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి కోరిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య. కేంద్ర రహదారి, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఢిల్లీలో శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి-వరంగల్ జాతీయ రహదారి 163 (హైదరాబాద్-భూపాలపట్నం రోడ్)లో పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. నేషనల్ హైవేను నాలుగు లైన్లుగా విస్తరించినప్పటికీ, కొన్ని గ్రామాల వద్ద సర్వీస్ రోడ్లు అనుసంధానం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ కేంద్ర మంత్రికి వివరించారు. నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, స్టేషన్ ఘనపూర్, చిన్నపెండ్యాల్, కరుణాపురం గ్రామాల వద్ద రోడ్లు ఉన్నా, జనగాం నుంచి ఈ గ్రామాల మధ్యలో లింకులు లేకపోవడం పెద్ద సమస్యగా మారిందని చెప్పారు. దీంతో గ్రామాల వాహనాలు నేరుగా ప్రధాన హైవేపైకి రావడం వల్ల రద్దీ పెరుగుతోందని, ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. నాలుగు లైన్ల సమయంలోనే అవసరమైన భూమి సేకరించారని, ఇప్పుడు కేవలం నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉందని త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఎంపీ డా.కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయాన్ని పరిశీలిస్తానని, అవసరమైన సూచనలు సంబంధిత అధికారులకు ఇస్తామని హామీ ఇచ్చారని ఎంపీ డా. కావ్య తెలిపారు.

# తెలంగాణలో విద్యాశాఖను గాలికి వదిలివేసిన రేవంత్ రెడ్డి

**ప్రభుత్వం 19 నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రిని కేటాయించారాలిప. ఐ.ఎఫ్.డి.స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున 22రోజున ఓంకార్ భవన్**



**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

బి.ఎన్ హాల్ బాగ్ లింగంపల్లి హైదరాబాద్ లో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ.ఐ.ఎఫ్.డి.స్)తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం వైఫల్యాల ఎండగడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 19 నెలలు అవుతున్న విద్యారంగానికి ఇచ్చిన హామీల నెరవేర్చలేదు. రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని పరోక్షంగా అమలు చేస్తూ ఈ రాష్ట్ర విద్యా రంగాన్ని బిజెపి చేతిలోకి పెట్టే కుట్రలు చేస్తుంది. రాష్ట్రంలో 2253ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం లేదు, 1500 పైగా పాఠశాలలో టాయిలెట్స్ లేవు, 28 వేల పైగా పాఠశాలలో కంప్యూటర్స్ లేవు,రెండు జతలు యూనిఫామ్స్ ఇవ్వాల్సిన ప్రభుత్వం ఒక జత మాత్రమే ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేసినారూ. ఇంకా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. గత ప్రభుత్వం పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ పథకం తీసుకొచ్చిన దానిని అమలు చేయడం లేదు, మధ్యాహ్నం భోజనానికి పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు ఇవ్వాల్సిన ఉన్న వాటిని పెంచడం లేదు, లైబ్రరీలు, త్రాగునీరు , ప్రహరీ గోడలు, టాయిలెట్స్ అదనపు గదులకు నిధులు ఇవ్వలేదు, పాఠశాల విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో నెట్టి వేయబడింది. ప్రైవేటు,కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజు దోపిడీకి అడ్డు అదుపు లేదు ఎల్ .కేజీ నుండి లక్షల ఫీజులు వసూలు చేస్తున్నారు. అడ్మిషన్ల పేరుతో డొనేషన్లు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అమ్మతు లక్షల రూపాయల దందా కొనసాగిస్తున్న ప్రభుత్వం నియంత్రం లేదు. రాష్ట్రంలో తక్షణమే ఫీజు నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. గురుకులల్లో కనీస సౌకర్యాలు లేవు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతవరుసగా 93 మంది చనిపోయినారు. దీనికి కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదు గురుకులల్లో ఆ శాస్త్రీయంగా తీసుకొని వచ్చిన సమయపాలన మార్చాలి అద్దెభవనలు నడుస్తున్న 662 గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలోను తీవ్ర నిర్లక్ష్యం చేస్తుంది. తక్షణమే ఫీజు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఇంటర్ విద్యాలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ లెక్చరర్స్ పోస్టులు భర్తీ చేయాలి పాఠశాల విద్యా లో ఖాళీగా ఉన్న ఎం.ఈ.ఓ డీ.ఈ.వో పోస్టులను తక్షణమే భర్తీచేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పరీక్షంగా ఎన్.ఈ.పి 2020 ను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి,ఎన్. ఈ.పి 2020 అమలు చేయకుండా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తుంది. విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించి బడి బస్సులు నడపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే భవిష్యత్తులో తీవ్ర ప్రతిఘటనలు రేవంత్ ప్రభుత్వం ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే విద్యా శాఖ ఉన్నప్పటికీ కనీసం ఒక రివ్యూ కూడా చేయలేదని కనీసం ఒక విద్యా సంస్థను కూడా సందర్శనలేదని ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కాకుండా ప్రైవేటు విద్యాసంస్థలను సందర్శిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మాలోతు జబ్బర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి మోసిన్, వస్కుల భరత్, రాష్ట్రకోశాధికారి పోతుగంటి కాశి, రాష్ట్ర కమిటీ సభ్యులు టి.కుమార్, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు బాగుండాలి





**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హసన్ పర్తి మండలం వంగపహాడ్ లోని జడ్పీ హైస్కూల్, అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే విద్యా ప్రమాణాలు బాగుండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. హసన్ పర్తి మండలం వంగపహాడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇదే ప్రాంగణంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పలు తరగతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏడు, పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి గదిలో సాంఘిక శాస్త్రంలోని జాతియోద్యమ పాఠ్యాంశాన్ని ఉపాధ్యాయుడు బోధిస్తుండగా పాఠ్యాంశంలో ఉన్నట్లుగా దేశ పటాన్ని చూపిస్తూ ఆనాటి ప్రాంతాలను విద్యార్థులు గుర్తించాలని కలెక్టర్ సూచించగా విద్యార్థులు గుర్తించారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఉపాధ్యాయులు నిర్వహించిన ప్రారంభ పరీక్ష , దానికి సంబంధించిన జవాబు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఏడో తరగతి విద్యార్థులతో ఆ ప్రశ్న పత్రంలోని ప్రశ్నలకు విద్యార్థులను కలెక్టర్ జవాబులు అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయులు మెరుగుపరచాలని సూచించారు. త్వరలో పాఠశాలను మళ్లీ సందర్శిస్తానని, ఆ రోజు నాటికి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా ప్రమాణాలతో పాఠ్యాంశాల బోధన సాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలోనే ఉన్న అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారుల సంఖ్య, అక్కడ అందుతున్న సౌకర్యాలను గురించి ఆరా తీశారు. గ్రామానికి చెందిన విద్యార్థులు బయటకు వెళ్లి చదువుకోవడానికి గల కారణాలను ఆరా తీసి నివేదికను సమర్పించాలని ఎంఈఓ శ్రీనివాస్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంఈఓ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మద్యం టెండర్లను అడ్డుకుంటాం

**గౌడ్స్‌కి తెలంగాణలో నిర్వహించనున్న మద్యం టెండర్లలో 25% వాటా కల్పించాలి**

**డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్**

**తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి**



**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా బీసీ లకు ఇచ్చిన 42% రిజర్వేషన్ లను బిల్లు చేసి, చేతులు దులుపుకున్నాదని, రిజర్వేషన్స్ మా పరిది లో లేవని న్యాయ స్థానాల పరిది లోకి కేంద్రం పరిది లో ఉన్నాయి అని తప్పించుకుంటారు, కానీ మీ పరిది లో ఉన్న, అంశం మీరు కామారెడ్డి డిక్లరేషన్ లో గౌడ్స్ కి ఇచ్చిన హామీని ఎందుకు ధ్వంసం చేస్తూ, ఇచ్చిన హామీ ప్రకారం 25% మద్యం టెండర్ లలో వాటా ఎందుకు కల్పించటం లేదో సమాధానం చెప్పాలన్నారు.. గతం లో కెసిఆర్ గారి ప్రభుత్వం ఇచ్చిన 15% వాటా నే అమలు చేయటాన్ని తెలంగాణ జాగృతి తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు.. ముఖ్యమంత్రి, మంత్రి వర్గ పరిది లో నిర్ణయం ఉన్న, ఆ దిశగా నిర్ణయించకుండా కాంగ్రెస్ గౌడ సమాజం ఓట్ల ను దండుకొని ఈరోజు గౌడ్స్ కి తీరని అన్యాయం చేసింది అన్నారు.. ప్రమాద వాశాత్తు మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఎక్కడ ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు.. ఊరురా, ప్రతి గ్రామ పంచాయితీ కి 05 ఎకరాల స్థలం గౌడ్స్ కి కేటాయించి ఈత, తాటి వనాలను పెడతాం అని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్ ఎక్కడ ఎక్కడ స్థలాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.. తక్షణమే గౌడ్స్ కి కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన 25% మద్యం టెండర్ల వాటా ప్రకటించకుంటే మద్యం టెండర్లను అడ్డుకుంటామని, పెంచిన 3 లక్షలను యధావిధిగా 2 లక్షల కు కుదించాలని శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు.. గౌడ సమాజం ఇకనైనా ఈ నయవంచకా కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలని, స్థానిక ఎన్నికల సమరం లో కాంగ్రెస్ ని ఉప్పు పాతర వేయాలని పిలుపునిచ్చారు...

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన కడియం శ్రీహరి



**జై భీమ్ న్యూస్ జనగాం**

జఫర్ గడ్ మండలం తీగారం గ్రామానికి చెందిన జిట్టబోయిన మల్లయ్య ఇటీవల మరణించగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం తమ్మడపల్లి (జీ) గ్రామానికి చెందిన స్టేషన్ ఘనపూర్ ఎస్టీవీ రిపోర్టర్ కొత్త రంజిత్ తండ్రి కొత్త వెంకటేశ్వర్లు తీవ్ర అనారోగ్యంతో అస్పత్రిలో చికిత్స చేయించుకోవడంతో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సూచించిన విధంగా మందులు వేసుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన వేల్పుల సోమ నర్సమ్మ, గాజుల సంపత్, సోన్నాయిల ఎల్లయ్య, పందిబోయిన సోమయ్య, మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కే. యూ. వి.సి ఆచార్య ప్రతాప్ రెడ్డిని కలిసి శు భాకాంక్షలు తెలిపిన పార్ట్ టైం అధ్యాపకులు

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైమ్ అసోసియేషన్ అద్వర్యములో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ఆచార్య. ప్రొ. ప్రతాపరెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఈ నెల 19,20,21 తారీకు లలో తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ కాన్ఫరెన్స్ నిర్వించటం వల్ల యూనివర్సిటీ పేరు ప్రఖ్యాతలు దేశవ్యాప్తంగా తెలవటం జరిగినదన్నారు.ఇలాంటి కాన్ఫరెన్స్ లు ఇంకా ఎక్కువగా నిర్వాహించి, మంచి అకాడమిక్ వాతావరణం ఏర్పాటయ్యే విధముగా చూడాలని కోరారు. అధ్యాపకుల యొక్క మద్దతు తమకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ సమావేశములో జనరల్ సెక్రటరీ డాక్టర్ కె. నాగేశ్వరావు,చీఫ్ అడ్వైజర్ డాక్టర్ ఓ. మోహన్,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.భారత్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ చారీ,సీనియర్ లెక్చరర్స్ డాక్టర్ డి.శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ పీ. మహేందర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# హనుమకొండలో అట్టహాసంగా జరిగిన ఓరుగల్లు జానపద జాతర 2025





**దివంగత ధీకొండ సారంగపాణి ,కూనమల్ల శంకర్ స్మారకంగా పలువురికి అవార్డులు అందచేత**
**ఉత్సాహంగా పాల్గొని ఉమ్మడి జిల్లా ఐక్యతను చాటిన కళా పెద్దలు,**
**యువ రచయిత గాయకులు**
**అందరిని అలరించిన చిన్నారుల జానపద నృత్యాలు - పాటలు**

జై భీమ్ న్యూస్ హన్మకొండ

జానపద దినోత్సవం సందర్భంగా కీ శే దీకొండ సారంగపాణి, కూనమల్ల శంకర్ స్మారకంగా తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ, అంజలి గ్రూప్ సంయుక్తంగా హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లోని శ్రీ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జానపద జాతర కార్యక్రమానికి ప్రజా సామాజిక రచయిత ,గాయకులు శ్రీ వల్లంపట్ల నాగేశ్వరరావు ,తెలంగాణ సాంస్కృతిక మండలి సభ్యులు ,కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ ప్రముఖ సినీ గేయ రచయిత ,గాయకులు వరంగల్ శ్రీనివాస్ ,అంజలి మీడియా గ్రూప్ చైర్మన్ కామిశెట్టి రాజు ,ప్రముఖ రచయిత ,గాయకులు గిద్దె రామ్ నర్సయ్య ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. రచయిత ,గాయకులు గోల్కొండ బుచ్చన్న ,తాళ్ల సునీల్ ,జూపాక శివ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి, రాష్ట్రం నలుమూలలా నుండి జానపద గాయని ,గాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని నాటి శంకర్ ,సారంగపాణి ల పాటలకు వారి అట పాటలతో అందరిని అలరించారు. ఓరుగల్లు జానపద దిగ్గజాలుగా ప్రపంచానికి మన జానపదాన్ని పరిచ్చయం చేసిన కీ.శే.దీకొండ సారంగపాణి, కూనమల్ల శంకర్ పాటలను ,వారి గొప్పదనాన్ని నేటి తరానికి తెలియచేయడానికి ప్రతి చోట మల్లి వారి పాటలను అందరు పాడుతూ ,డాన్స్ లు చేయాలనీ అందుకే వారి పాటలకు పట్టాభిషేకం చేయడంతో పాటు మన ప్రాంతానికి వన్నె తెచ్చిన ఇరువురి పేరుపై జానపద విభాగం మరియు వారి స్మారకంగా జానపద లిజెండ్స్ అవార్డు ను ఏర్పాటు చేస్తున్నట్లు జానపద కళారూపాలైన అన్ని విభాగాలలో కృషి చేస్తున్న వారికీ అవార్డులను అందచేస్తున్నట్లు గ్రూప్ చైర్మన్ కామిశెట్టి రాజు పటేల్ తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ శ్రీ మామిడి హరికృష్ణ కి, కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు ,కళాకారులకు అందరికి ప్రత్యేక ధన్య వాదాలను వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ వల్లంపట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ నాటి తరంలో అందరికి సుపరిచితులైన సారంగపాణి, కూనమల్ల శంకర్ లను నేడు మళ్ళీ గుర్తు చేసే ఇలాంటి కార్యక్రమమ్ నిర్వహించడం అభినందనీయమని తెలుపుతూ వారితో వారికీ ఉన్న జ్ఞాపకాలను గుర్తుచేశారు. మళ్ళీ ఇన్నాళ్లకు వారి పాటలకు పట్టాభిషేకం జరుగడం సంతోషంగా ఉన్నదని అన్నారు. మరో అతిధి తెలంగాణ సాంస్కృతిక మండలి సభ్యులు ,కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ ఓరుగల్లు కళామతల్లి ఒడిలో అనేక మంది కళాకారులు పురుడుపోసుకున్నారని వారిలో జానపదాన్ని ప్రపంచానికి తెలియచెప్పిన ఇద్దరు ఉద్దండులు సారంగపాణి, శంకర్ ను అలాంటి వారు బౌతికంగా మన మధ్యలేకున్నా వారి పాటల రూపంలో సజీవంగానే ఉంటారని కానీ నేడు పల్లెపాటలు కూడా కలుషితం అయిపోయి డి జె లలో బందీలుగా మారుతున్న క్రమంలో నేడు అంజలి గ్రూప్ కామిశెట్టి రాజు వారి పల్లె పాటలు మళ్ళీ ఈ తరానికి అందించడానికి వారి పాటలకు పట్టాభిషేకం చేసే ఈ కార్యక్రమం నిర్వహించడం పై మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాని వారు అన్నారు. ప్రముఖ సినీ గేయ రచయిత ,గాయకులు వరంగల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆనాడు వారిని చూస్తూ పాడిన మరియు రాసిన పాటలు మాకు ఎంతో పేరు తెచ్చాయని దురదుష్టవశాత్తు వారి మరణాంతరం వారి వారసత్వంగా ఆ పాటలను కొనసాగించే అదృష్టం తనకు దక్కిందని వరంగల్ పేరే తన ఇంటి పేరుగా మారిపోయిందని ఇదంతా పాటకున్న గొప్పదనమ్ మీ అందరి అబిమనంమని తెలుపుతూ ప్రజల గుండెల్లో ఎప్పుడు వారు సజీవంగా ఉంటారని ఈ అంజలి గ్రూప్ వారు ఏమి ఆశించకుండా ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించడం మళ్ళీ వారి పాటలకు నేడు చిన్నారుల నృత్యం చేయడం సంతోషాన్ని కల్గించిందని అన్నారు. మరో అతిధి రచయిత - గాయకులు గిద్దె రామ్ నర్సయ్య మాట్లాడుతూ పాటలకు పట్టాభిషేకం మనందరికీ గర్వకారణమైన సారంగపాణి, శంకర్ అన్నల పాటలను నేడు మళ్ళీ నేటి తరానికి తెలియచెప్పే ప్రయత్నం గొప్పదని నిజంగా వారిని అందరు అభినదించాలని అన్నారు. మేము కళాకారులుగా నేడు ఈ స్థాయిలో ఉన్నామంటే ఆ పాట ద్వారా నేనని ఓరుగల్లు ఖ్యాతిని ఖండాలను దాటించిన ఇద్దరు అన్నలను నేడు మళ్ళీ యాదిచేసుకోవడం ఈ కార్యక్రమానికి నన్ను పిలువడం సంతోషంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా విచ్చేసిన సారంగపాణి సతీమణి ప్రమీల ,కుమారులు గౌతమ్ ,రాజమహేంద్ర ,కుమార్తె ప్రణీత లు మాట్లాడుతూ వారు మరణించి ఇన్ని సంవత్సరాలు గడచినా ఇంకా అందరు గుర్తుంచుకోవడంతో పాటు ఈనాడు ఇల్లాంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇంకా వారి సన్నిహితులు ,సహచరులు వారితో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాటలు పాడి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సారంగపాణికి కాకతీయ బుక్ అఫ్ నేషనల్ రికార్డ్ ప్రకటించగా రికార్డ్ సర్టిఫికెట్‌ను వారి కుటుంబసభ్యులకు అందచేసి ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమం లో సీనియర్ సంగీత దర్శకులు శీతల రాఘవేందర్, డాక్టర్ వెన్నెల శ్రీనాథ్ ,ఆకుల సదానందం, తెల్లం మురళీ మధు, ధారా దేవేందర్, తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్ ,గూడూరు బాలాజీ ,ఏనుగు నారాయణ ,ఇమ్మానియల్ ,అడ్వకేట్ శ్రీకాంత్ ,సురేందర్ రావు ,ఎర్ర ప్రసూనా ,డాక్టర్ అనిత , నాగజ్యోతి ,రాంప్రసాద్ ,వాసుదేవరెడ్డి ,చక్రపాణి ,మైసమ్ ఎర్రన్న ,కళా శారద ,భుజంగరావు ,కొండా రంగనాథ్ ,ఇనుగుర్తి మధు ,రమేష్ ,షాలిని ,విజయ్ ,ఇంకా పలువురు జానపద గాయనీ గాయకులూ ,వివిధ పాఠశాల ల నుండి చేసిన ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర 2025





జై భీమ్ న్యూస్ వరంగల్

ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర - 2025 కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధి లోని దివిటిపల్లి గ్రామంలో శుక్రవారం ఎంజిఎన్ఆర్ఈజిస్ క్రింద 12 లక్షల రూపాయల వ్యయంతో నూతన అంగనవాడి భవన నిర్మాణానికి, 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించే కడారిగూడెం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంజిఎన్ఆర్ఈజిస్ ఉపాధి హామీ కూలీల లబ్ధిదారులకు పశువుల కొట్టం, మామిడి తోట పెంపకపు మంజూరు పత్రాలు ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారద అందజేశారు. తదనంతరం వన మహోత్సవంలో భాగంగా స్కూల్ ఆవరణలో వారు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్లకు ధీటుగా అంగన్వాడి స్కూల్‌లను అందుబాటులోకి తీసుకొని వచ్చి పిల్లలు వస్తువులు, రంగులు గుర్తుకు పట్టే విధంగా శిక్షణ అలాగే ఊర్లో పిల్లలను అంగన్వాడిలో వదలి వారి పనులకు వెళ్తారు కావున అంగన్వాడి వర్కర్ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ఈ నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి మనమే నిర్మాణం చేసుకుందాం అన్నారు. గ్రామస్తులు ఎవరు పిల్లలను ప్రైవేట్ స్కూల్ లకు పంపద్దనీ ప్రభుత్వ స్కూల్లో అని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రైవేట్ స్కూల్ల ధీటుగా ప్రభుత్వ స్కూల్లను తీర్చిదిద్దుతు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తున్నారన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 18 నెల్ల కాలంలో విద్యార్థుల కోసం 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకొని రావడం జరిగింది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ గ్రామానికి 12 ఇందిరమ్మ ఇళ్లలను కేటాయించడం జరిగింది అన్నారు. అందులో సుమారు ఇప్పటికి 9 ఇండ్లు నిర్మాణ పూర్తి చేసుకుని విధంగా ఉన్నాయిన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి 3500 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించగా నాది దళిత నియోజకవర్గం నాకు ఇంకో 1500 ఇండ్ల కేటాయించామని సీఎం రేవంత్ రెడ్డి గారిని, మంత్రి పొంగులేటి రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా ఉండేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పనుల జాతర కార్యక్రమాల్లో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం 25 కోట్ల 31 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించుకోవడం, శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందన్నారు. అందులోమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం క్రింద 11కోట్ల 14 లక్షల రూపాయల వ్యయంతో 3003 పనులైన పశువుల కొట్టాల నిర్మాణం కోళ్ల షెడ్లు, గొర్రెల షెడ్లు, కొత్త వ్యవసాయ బావుల నిర్మాణం పండ్ల తోట గల పెంపకం చెక్ డాములు అజోలా పిట్లో నిర్మాణాలకు వాళ్ల శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని, వాటర్ షెడ్ ద్వారా 3.97 కోట్ల రూపాయల వ్యయంతో 254 పనులైన ఫారం పాండ్స్, చెక్ డ్యామ్ ల నిర్మాణం, స్వచ్ఛభారత్ గ్రామీణ్ పథకం కింద 7.26 కోట్ల రూపాయల వ్యయంతో 2870 పనులైన మరుగుదొడ్లు కమ్యూనిటీ సోక్ పిట్ వేస్ట్ నిర్వహణ, అదేవిధంగా పంచాయతీరాజ్ ద్వారా 3 కోట్ల రూపాయల వ్యయంతో గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కుటుంబాలకు, నిబద్ధతతో పని చేసిన వర్కర్లు పారిశుధ్య కార్మికులకు కలెక్టర్, ఎమ్మెల్యేలు సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో యూరియాకు బదులుగా నానో యూరియా లిక్విడ్ డ్రోన్ తో స్ప్రే చేసే విధానంపై వ్యవసాయ శాఖ రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామిరెడ్డి, డిడబ్ల్యు ఓ రాజమణి, పంచాయితీ ఈఈ ఇజ్జగిరి, వర్ధన్నపేట ఏఎంసీ ఛైర్మన్ నరకుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై సమీక్షా



వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి కార్యాలయంలో డాక్టర్.బి.సాంబశివ రావు అధ్యక్షతన టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ అభయాన్ జిల్లాలో టీబి వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి పరీక్షలు తెమడ ద్వారా, ఎక్సరే ద్వారా పరీక్షలు నిర్వహించి ఫలితాలను నిశ్చయ్ పోర్టల్ లో నమోదు చేసి తగు చికిత్సలు అందించాలని కోరారు. ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ప్రతి ఒక్కరు ప్రజలకు టీబి వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించి వ్యాధులకు గురికాకుండా చేయాలన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి మాట్లాడుతూ ఇంటెన్సిఫైడ్ టీబీ క్యాంపెయిన్ ప్రోగ్రామ్ వరంగల్ జిల్లాలో అమలు చేయడానికి గతంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ ఆధ్వర్యంలో వైద్యాధికారులకు, సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఇంటెన్సిఫైడ్ టీబీ క్యాంపెయిన్ విస్తృతంగా నిర్వహించి ముందుగా అన్ని గ్రామాలలో ఉన్న 60 సంవత్సరాలు పైబడిన వారు, డయాబెటిక్ వ్యాధిగ్రస్తులు, పొగ తాగే వారు, మద్యం సేవించే వారు, గత ఐదు సంవత్సరాల టిబీ వ్యాధిగ్రస్తులు, వారి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి వారికి టీబీ పరీక్షలు నిర్వహించాలని, టిబీ పాజిటివ్ ఉన్నవారికి వెంటనే ట్రీట్మెంట్ మొదలుపెట్టి డిబిటి అందేలా చూడాలని అన్నారు. టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆచార్య మాట్లాడుతూ టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ ప్రకాష్, డబ్ల్యూఎచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆచార్య, సిబ్బంది పాల్గొన్నారు.

# అప్పగించిన పనులను సమర్ధవంతంగా చేయాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




జై భీమ్ న్యూస్ వరంగల్

పోలీస్ అధికారులకు అప్పగించిన పనులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సింగ్ తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్ స్పెక్టర్లు పదోన్నతి పొందిన రమేష్, కుమార్ స్వామి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్ర చిహ్నాలు అలంకరించారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ ప్రజల నమ్మకానికి తగ్గట్లుగా పనిచేసి ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి. సి. ఆర్. బి ఏసీపీ డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక



జై భీమ్ న్యూస్ కరీంనగర్

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై.. రేవంత్ రెడ్డి పరిపాలన దక్షిత,నచ్చి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నాయకత్వాన్ని బలపరించేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరిన తనుగుల పాక్స్ చైర్మెన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు, బిజిగిరి షరీఫ్ మాజీ సర్పంచ్ యుగంధర్ రెడ్డి. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్. కార్యకర్తలు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# దసరా వరకు కళాశాలల మౌలిక వసతులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద






జై భీమ్ న్యూస్ వరంగల్

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధిపై ప్రిన్సిపల్స్ మరియు కమిటి చైర్మన్ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మరియు జడ్పీ సీఈవో ఇంచార్జ్ డిఆర్డిఓ రాంరెడ్డి ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి శ్రీధర్ సుమన్ పాల్గొని పాఠశాలల మౌలిక వసతుల ఏర్పాట్లపై సమీక్షించడమైనది. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 10 జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులు సదుపాయాల తీరు ఎలా ఉంది అనేది ప్రిన్సిపల్స్ మరియు కమిటీ చైర్మన్ లను అడిగి తెలుసుకుని ఏర్పాట్లకు ప్రభుత్వం నుండి. రూ .1.36 కోట్ల రూపాయలను ప్రిన్సిపాల్ ఎకౌంట్స్ కి బడ్జెట్ కేటాయించడం జరిగిందని, ఇట్టి బడ్జెట్ ను కమిటీ సభ్యుల మరియు కళాశాల ప్రిన్సిపల్స్ సహకారంతో కళాశాల అభివృద్ధి మౌలిక వసతుల ఏర్పాట్లు తదితర మౌలిక వసతుల పూర్తి కి ఇంజనీరింగ్ అధికారుల తో ముందస్తు ప్రణాళికల ఆమోదం తో దసరా వరకు కళాశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత ప్రిన్సిపల్స్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లను ఆదేశించారు. మౌలిక వసతులు ఏర్పాటుతోపాటు విద్యార్థిని విద్యార్థులకు విలువలతో కూడిన క్రమశిక్షణతో పాటు ఉన్నతమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ వారిని ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలల్లో ఎలక్ట్రిసిటీ వైరింగ్, కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకు కంప్యూటర్ల ఆధునీకరించుటకు ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యం లేని కళాశాలల్లో మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించి ఏర్పాట్లు చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్ ను పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందనున్న ఉద్యోగుల పెన్షన్, జిపిఎఫ్ చెల్లింపు పత్రాల సమర్పణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పత్రాలను అధికారులు సమర్పించాలి

ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, జిపిఎఫ్ పై అదాలత్

జై భీమ్ న్యూస్ హన్మకొండ

పదవీ విరమణ పొందే ఉద్యోగులు పెన్షన్, జిపిఎఫ్ చెల్లింపు పత్రాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా డీడీవోలు అకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి సమర్పించాలని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి లో విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, జిపిఎఫ్ సమస్యలపై డిడివోలు, ఖజానా శాఖ అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పెన్షన్, జిపిఎఫ్ పై ఏజీ, ఖజానా శాఖ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రిటైరైన తర్వాత వచ్చే బెనిఫిట్స్ గురించి పూర్తిగా తెలుసుకోవాలన్నారు. పెన్షన్, జిపిఎఫ్ పొందడానికి అన్ని పత్రాలు సరిగా ఉన్నాయా లేదా అని తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత ఉద్యోగులు పెన్షన్, జిపిఎఫ్ పొందడానికి ట్రెజరీలో అధికారులు ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హైదరాబాద్ ఏజీ కార్యాలయ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ అభయ్ అనిల్ కుమార్ సోనర్కర్, నరేష్ కుమార్, ఇతర అధికారులు మాట్లాడుతూ పెన్షన్, జిపిఎఫ్ సమస్యల పరిష్కారం కోసం అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించామని, వాటి పరిష్కారానికి బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెన్షనర్లకు పెన్షన్ చెల్లింపు ఆర్డర్లు, జిపిఎఫ్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల రెవెన్యూ అధికారులు వై వి గణేష్, విజయలక్ష్మి, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, ఉమ్మడి జిల్లాలోని డీడీవోలు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి విద్యార్థినీ ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా చదువు కొనసాగించాలి

అడిషనల్ డీ.సీ.పీ. రవి

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)

జై భీమ్ న్యూస్ హన్మకొండ







హనుమకొండలో 22-08-2025న "రీసెంట్ ట్రెండ్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ కెమికల్ అండ్ అలైడ్ సైన్సెస్ రీసెర్చ్ " అనే అంశంపై రసాయన శాస్త్ర విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ఈ రోజు ప్రారంభమైంది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్. బి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డు గ్రహీత ఎన్. రవి మాట్లాడుతూ రసాయన శాస్త్రం మానవ నిత్యజీవితంలో విడదీయరాని భాగంగా ఉంది అని ఈ జాతీయ సదస్సు తెలియజేస్తున్నదని తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని తదనుగుణంగా పట్టుదల, లక్ష్య నిర్దేశనంతో కష్టపడి చదివితే ఉన్నత ఉద్యోగాలను సాధించవచ్చునీ, ప్రతి విద్యార్థినీ ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా తమ చదువును కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సీనియర్ ప్రొఫెసర్ లలిత గురు ప్రసాద్ కీలకోపన్యాసం చేస్తూ పింగిళి మహిళా కళాశాల నిర్వహిస్తున్న ఈ జాతీయ సదస్సు రసాయన శాస్త్ర-అనుబంధ శాస్త్ర పరిశోధనలలో ఆధునిక సాంకేతిక కృత్రిమ మేధా మరియు సాంకేతికతలో వస్తున్న నూతన పోకడల విశిష్టతను తెలియజేస్తుందని చెప్పారు. విద్యార్థులు పుస్తక పరిజ్ఞానానికి పరిమితం కాకుండా సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానము మరియు సాంకేతిక విజ్ఞానంతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం చేయాలని సూచించారు. ఈ జాతీయ సదస్సు లో అధ్యక్షోపన్యాసం చేస్తూ కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ పింగిలి మహిళా కళాశాల 60 సంవత్సరాల స్వర్ణోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన జాతీయ సదస్సు రసాయన శాస్త్రంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యొక్క పాత్ర విశిష్టతను, అదేవిధంగా మానవ అభివృద్ధిలో సుస్థిర శక్తి వనరుల అభివృద్ధిలో అభివృద్ధిలో పర్యావరణహితంగా ఉండేటువంటి ఫార్మా రంగం ఉత్పత్తులలో వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులలో రసాయన శాస్త్రం తెలియచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న కాకతీయ యూనివర్సిటీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ జి హనుమంతు మాట్లాడుతూ రసాయన శాస్త్రం ఒక బహుళ విభాగ శాస్త్రంగా ఉండి జీవశాస్త్రపరంగా వ్యవసాయంలో ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ ల తయారీలో మమేకమై ఉందని అదేవిధంగా ఫార్మా రంగంలో కీలక ఔషధ నిర్మాణంలో భాగమైనదని తెలి పారు. గౌరవ అతిథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఈ రసాయన శాస్త్ర సదస్సులో ప్రవేశ పెడుతున్న పరిశోధనా పత్రాలు వాటి ఫలితాలు పరిశోధక విద్యార్థులు అధ్యాపకులు మరియు డిగ్రీ విద్యార్థులకు అందుబాటులో ఉంచటానికి ఈ సెమినార్ ఉపయోగపడుతుందని తెలిపారు. మరొక గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ సి. హెచ్. సంజీవరెడ్డి మాట్లాడుతూ రసాయన శాస్త్రం తెలంగాణలోనే ఉత్తమ మహిళా కళాశాలలో ఒకటైనటువంటి పింగిళి మహిళా కళాశాల ప్రగతికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి నాయకత్వం విద్యార్థినుల క్రమశిక్షణ మూల కారణమని తెలిపారు. నిజ జీవితంలో టూత్ పేస్టు నుండి సబ్బుల వరకు ప్రతి వస్తువు రసాయన శాస్త్ర సంబంధితమైనదే అని తెలిపారు. ఈ జాతీయ సదస్సు సమన్వయకర్త డా. ఎం అరుణ జాతీయ సదస్సు యొక్క ప్రాధాన్యతను, ఉద్దేశ్యాన్ని, లక్ష్యాలను సదస్సులో తెలియజేస్తూ సదస్సు కొరకు 207 పరిశోదన పత్రాలు వచ్చాయనీ, మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా పరిశోధనా పత్రాలు వచ్చాయని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ జాయింట్ సెక్రెటరీ ప్రొఫెసర్ వి. రవీందర్ ఈ సందర్భంగా జాతీయ సదస్సు నిర్వాహకులను అభినందించారు. ఈ సదస్సులో 203 మంది రాసిన పరిశోధక పత్ర వ్యాసాలను ఐ. ఎస్. బి. ఎన్ తో కూడిన సావనేర్ ను ముఖ్య అతిథి, ఇతర అతిథులు మరియు ప్రిన్సిపాల్, నిర్వాహకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. తదనంతరం అతిథులను పుష్పగుచ్ఛం, శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు, పరిశోధకులు, ఔత్సాహికులు టెక్నికల్ సెషన్ లో తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఈ జాతీయ సదస్సు కో కన్వీనర్ డాక్టర్ ఎం ప్రశాంతి, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా .సురేష్ బాబు, డాక్టర్ ఉదయశ్రీ, బాలరాజు, జ్యోతి ,అధ్యాపకులు డాక్టర్ సారంగపాణి, డాక్టర్ అరుణ ,డాక్టర్ బి యుగంధర్, డాక్టర్ శ్రీలత, జ్యోతిర్మయి మహిత, మమత, రాజేశ్వరి, డా. శ్రీనివాస్, బాలరాజు, సారంగపాణి, రాజు, ఉదయశ్రీ, ప్రశాంతి, రాంరెడ్డి, డా. మహేష్ ,కవిత, సుమలత, డా. యుగంధర్ మరియు భోధన బోధనేతర సిబ్బంది, ఇతర కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిట్టల దొర హరీష్ రావు అబద్దాలు ఆడుడు మానుకో

తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న హరీష్ రావు

జై భీమ్ న్యూస్ సిద్దిపేట




సిద్దిపేట అభివృద్ధికి రెండు కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేయించింది కాంగ్రెస్, హరీష్ రావు నిధులు మంజూరు చేస్తే పాత బస్టాండ్ సర్కిల్ వద్దకు చర్చకు రావాలి. మంత్రి కొండా సురేఖతో మాట్లాడి సిద్దిపేట అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాం. యూరియా ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం, చిత్తశుద్ధి ఉంటే బిజెపిని ఒత్తిడి చేయండి. ఐకెపిలో రైతుల వద్ద ప్రతి గింజను కొన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. మాయమాటలు చెప్తే కట్టడి చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పనులను హరీష్ రావు చేసాడని ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జూన్ నెల లో సిద్దిపేట నియోజకవర్గంలో ఉన్న గ్రామ పంచాయతీలకు అంగన్వాడీలకు నిధులు కావాలని మంత్రి కొండ సురేఖ కి 2 -6-2025 నాడు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఆ తర్వాత ఇంచార్జ్ మంత్రి వర్యులుగౌ కొండా సురేఖ 5= 6-2025 తేదీ నాడు సంతకం చేసి అప్రూవల్ ఇవ్వడం జరిగిందన్నారు అతర్వాత స రెండు కోట్ల 60 లక్షల రూపాయలు నిధులు కేట కలెక్టర్ ఆఫీస్ నుండి 10.06.2025 రోజున ప్రొసీడింగ్ వచ్చిందన్నారు. ఆ తర్వాత రోజే 11=6=2025 నాడు కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రెండు కోట్ల 60 లక్షల రూపాయలు సిద్దిపేట అభివృద్ధికి వచ్చాయని చెప్పడం జరిగిందన్నారు. కానీ గురువారం హరీష్ రావు అఫీషియల్ వాట్సాప్ గ్రూప్ లో హరీష్ రావు రెండు కోట్ల 60 లక్షలు మంజూరు చేపించారని ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. తాము మంజూరు చేసినట్లు అన్ని రకాల ఆధారాలు ఉన్నాయని దమ్ముంటే మీ దగ్గర కూడా ఏదైనా ఆధారాలు ఉంటే రెండు రోజులలో పాత బస్టాండ్ సర్కిల్ వద్ద చర్చకు రావాలని హరీష్ రావుకు సవాలు విసిరారు. రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ కాలువలకు భూ పరిహారం ఇవ్వకుండా రైతులను మోసం చేసింది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని యూరియా ను కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది కానీ వారు ఇవ్వకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారన్నారు. రైతులు పండించిన ప్రతి బియ్యపు గింజను రేవంత్ సర్కార్ కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే తమతో కలిసి రావాలని బిజెపిని ఒత్తిడి చేద్దాం అని పేర్కొన్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్న రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనిని కొనియాడారు. ఇప్పటివరకు సిద్దిపేట అభివృద్ధికి 22 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. సిద్దిపేటలో రోడ్లు డివైడర్లను చూపించి అభివృద్ధి అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకున్నారని కానీ ఇంకా సిద్దిపేట లో అభివృద్ధి పనులు చేయాల్సినవి చాలా ఉన్నాయి అన్నారు. ఏప్పటికైనా సిద్దిపేట అభివృద్ధి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కలీముద్దీన్ అహ్మద్, మార్క సతీష్ దాస అంజన్న, కౌన్సిలర్స్ సాకి ఆనంద్, రియాజుద్దీన్, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు అర్షద్, రాజబాహదూర్ రెడ్డి, మేరుగు రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు వాహబ్, గాయసుద్దీన్, బైరి సాయి ముదిరాజ్, దేశెట్టి నరేష్, ఎన్. ఎస్. యూ. ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రషద్, పట్టణ మహిళా అధ్యక్షులు మార్క పద్మ, రేణుక, రజని, సన, సాయి ప్రతాప్, నరేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో దూరవిద్య పరీక్షలు ప్రారంభం!

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్



కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న డిగ్రీ మూడవ సంవత్సరం పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమైనాయి. ఈ పరీక్షలను కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్, సహాయక పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పద్మజ, ఆర్ట్స్ కళాశాల పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ శ్రీదేవి పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ విధానంలో ఎలాంటి అపోహలకు తావు ఉండకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలు సెప్టెంబర్ 9వ తేదీ వరకు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# మాటల ప్రభుత్వం కాదు - చేతల ప్రజా ప్రభుత్వం ఇది





**అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న గొప్ప కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం**

**అధికారులు సమన్వయంతో ప్రజలకు ప్రజా పాలన సేవలు అందించాలన్నారు**

**నాడు కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన రేషన్ కార్డు లు నేడు మళ్ళీ కాంగ్రెస్ హయాంలోనే**

**గ్రామ పంచాయతీ భవనానికి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ 20 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు**

జై భీమ్ న్యూస్ హన్మకొండ

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు పాలనపరమైన ఇబ్బందులు కలగకుండా నేడు ఐనవోలు మండల పరిధిలోని ఉడుతగూడెం గ్రామంలో పనుల జాతర 2025 లో భాగంగా ఎం.జి. ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ 20 లక్షల రూపాయల నిధులతో గ్రామ పంచాయతీ భవనానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు. తొలుత ఎమ్మెల్యే నాగరాజు ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికిన నాయకులు గ్రామస్తులు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాజీ సర్పంచ్ జున్నపురెడ్డి చంద్రరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని గత 10 సం.లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదనీ మళ్ళీ ఇందిరమ్మ ప్రభుత్వంలో వచ్చాకే అర్హులైన వారికి రేషన్ కార్డులను అందించమన్నారు మన వర్ధన్నపేట నియోజవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం కేటాయించగా సుమారు ఇప్పటికే 2500 పైగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందన్నారు. అలాగే గౌరవ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మరియు రైతులకు ఆత్మీయ భరోసా మహిళలకు పెద్ద పీట వేస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్తున్న తరుణంలో ప్రతిపక్షాలు చేసే కుట్రలను తరిమికొడుతూ మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ ,,టిల్లు వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనం తెలంగాణ ఇచ్చిన పార్టీని థర్డ్ గ్రేడ్ పార్టీ అనడం ఆయన అజ్ఞానం లక్షల కోట్ల అవినీతి డబ్బు ఉందని కళ్ళు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడు. గతంలో మంత్రిగా చేసిన ఆయనకు యూరియా ఎక్కడనుంచి వస్తుందో తెలియదా కొంచం సిగ్గు ఉందా ట్విట్టర్ టిల్లు నీకు తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదన్నారు. ప్రజలు బిఆర్ఎస్ బిజెపి మోసపూరిత మాటలను నమ్మవద్దని కానుక రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా జె.బి.ఎం ఛైర్మన్ జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గ్యాదర భాస్కర్ మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సాయిబాబు



వర్ధన్నపేట. జై భీమ్ న్యూస్

వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా సాయిబాబు బాధ్యతలు స్వీకరించడం జరిగింది ఇంతకుముందు పనిచేస్తున్న ఎస్సై చందర్ టాస్క్ ఫోర్స్ కి బదిలీ కాగా తన స్థానంలో ఈరోజు సాయిబాబు వర్ధన్నపేట ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజా ప్రతినిధులు ప్రజలు సహకరించాలన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు




ఏటూరు నాగారం, జై భీమ్ న్యూస్

ఏటూరు నాగారం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో బండారి సమ్మయ్య ఇంటి వద్ద పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందగ ఏటూరు నాగారం ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.2,150 నగదు మరియు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సైలు నరేష్, రచిత్రలు, కానిస్టేబుల్ ధృవ, విక్రమ్‌లు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ అమలు ఏమైంది..?

**వైన్ షాపులలో గౌడ కులస్తులకు 25 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే**

**బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**

జై భీమ్ న్యూస్ హన్మకొండ



బీసీలకు అన్ని రంగాలలో మేలు చేస్తామని చెప్పి, కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బీసీ డిక్లరేషన్ లోని అంశాలు ఏమయ్యాయని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లడుతూ గౌడ కల్లుగీతా వృత్తిదారుల ఉపాధిని పెంచే విధంగా నూతన మద్యం పాలసీని పున సమీక్షించాలని ఆయన కోరారు. గౌడ్ లకు 25% వైన్ షాపుల్లో రిజర్వేషన్లు ఇచ్చి, కామారెడ్డి డిక్లరేషన్ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కల్లుగీతా కార్మికులకు వైన్ షాపులు ఇవ్వాలని, మద్యం షాపుల వల్ల గీతా కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, అందుకే గౌడన్నలకు 25% రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఇప్పటికే గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు నడవడంతో కల్లు అమ్ముడుపోక గీతా కార్మికులు, గౌడ కులస్తులు ఉన్న ఒక ఆధారమైన ఉపాధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15% ఉన్న ఈ మద్యం షాపులను 25% పెంచడానికి గౌడ సొసైటీ కి ఆదేశాలను ఇచ్చి గౌడ కులస్తులను ప్రోత్సహించాలని కోరారు. పాత పద్ధతిలోనే టెండర్లను నిర్వహిస్తే గౌడ కులస్తులమంతా మద్యం టెండర్ల ప్రక్రియను అడ్డుకుంటామని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు.

## నేరస్తులు తప్పించుకోలేరు

**భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**




భూపాలపల్లి, జై భీమ్ న్యూస్

నేరస్తులు తప్పుచేసి చట్టం ముందు తప్పించుకోలేరని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు శుక్రవారం పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ కాటారం డిఎస్పి సూర్యనారాయణ సీఐ నాగార్జున రావు మహా ముత్తారం ఎస్ఐ మహేంద్ర కుమార్ కోర్టు లైజైనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ వెంకన్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ కానిస్టేబుల్ రమేష్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్షనికావేశంలో నేరానికి పాల్పడిన మహా ముత్తారం మండలానికి చెందిన ముగ్గురు నిందితులకు యావత్ జీవ కారగార శిక్ష పడిందని ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా శిక్ష నుంచి తప్పించుకోలేరాని అన్నారు అధికారులు కేసుల నుంచి నిధులు తప్పించుకోకుండా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

## ఆదివాసీ హక్కులను కాపాడుకుందాం

**ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసులపై జరుగుతున్న హత్యాఖాండను ఆపివేయాలి**




జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

మధ్యభారతంలో ఆదివాసులపై పాలకులు కొనసాగిస్తున్న మారణకాండను ఆపివేయాలని కోరుతూ ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన హన్మకొండలోనీ అంబేద్కర్ భవన్ లో జరిగే ఆదివాసి హక్కులు - కార్పొరేటీకారణ, కగార్ హత్యాకాండ - కాల్పుల విరమణ అంశంపై నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఈరోజు కాకతీయ విశ్వవిద్యాలయ ప్రధాన గ్రంధాలయం వద్ద గోడ పత్రికను డి.ఎస్.ఏ, పి.డి.ఎస్యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డి.ఎస్.ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, పి.డి.ఎస్.యూ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ లు మాట్లాడుతూ మధ్య భారత దేశంలో ఆదివాసులపై జరుగుతున్న జాతి హనాన్ని ఆపివేయాలని, ఆదివాసీ చట్టాలను అమలుచేయాలనీ, అడవిలో ఉన్న సహజ వనరులను కార్పొరేట్లకు దోచి పెట్టె విధానాలకు వ్యతిరేకంగా పౌరులు, ప్రజాస్వామిక వాదులు పోరాడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఏ జిల్లా కన్వీనర్ శివ, నాయకులు సునీల్, శేఖర్, నరేష్, పి.డి.ఎస్.యూ నాయకులు వరుణ్, మురళి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గంగారం మరియు కొత్తగూడ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

గంగారం, జై భీమ్ న్యూస్

మహబూబాబాద్ జిల్లా గంగారం మరియు కొత్తగూడా పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకెన్ ఐపిఎస్ తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను రిసెప్షన్ రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు వినాయక నవరాత్రుల సందర్భంగా సంబంధిత విపిఓలు గ్రామాలకు వెళ్లి ఎన్ని వినాయక మండపాలు ఉన్నాయి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలి. పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననాలు పొందాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి పాత నేరస్తులపైన కేడీలు బీసీలు సస్పెక్ట్‌లను తరచుగా తనిఖీలు చేయాలని పాత నేరస్తులపై నిగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారం ఎస్సై రవికుమార్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లక్నవరం ముంపు పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పస్రాఎస్సై అచ్చ కమలాకర్**

పస్రా, జై భీమ్ న్యూస్



మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు ప్రహిస్తున్నాయని, లక్నవరంలోకి 33.6 అడుగులు గల నీటి సామర్థ్యంకి వరద నీరు వచ్చి చేరి మత్తడి పడుతుంది. ప్రవాహం పెరుగుతుండడంతో ముంపు ప్రాంత ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి, ఎవరు కూడా చేపల వేట కి వెళ్ళద్దు, వర్షం తగ్గే వరకు పశువులని, మేకలని ఇంటి దగ్గరే మేపుకోవాలని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు. ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అత్యవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలి. ముంపు ప్రాంత ప్రజలు ప్రమాదం అనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పస్రా పోలీస్ స్టేషన్ నంబర్స్ 8712670085, 8712670086 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని లేదా ఎత్తైన సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి మంగపేట ఎస్సై సూరి

మంగపేట, జై భీమ్ న్యూస్




గణేష్ నవరాత్రులను ప్రశాంత వాతావరణం లో జరుపుకునేలా ప్రతి ఒక్కరు సహకరించాలని మంగపేట ఎస్సై సూరి కోరారు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన గణేష్ ఉత్సవ నిర్వాహకులతో రాజకీయ నాయకులతో శుక్రవారం మంగపేట పోలీస్ స్టేషన్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ సూరి మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు తమ వివరాలు స్టేషన్లో నమోదు చేయించాలన్నారు గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకునే వారు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు గణేష్ నవరాత్రి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని భద్రత పరమైన చర్యలు అదృష్ట పోలీసు శాఖ సూచించే నియమ నిబంధనలు పాటించాలని ఎస్సై కోరారు.

# కాజీపేట దర్గాను దర్శించిన జిల్లా కలెక్టర్



జై భీమ్ న్యూస్ హన్మకొండ

హనుమకొండ జిల్లా కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. సయ్యద్ అఫ్జల్ బియభాని దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు దర్శించుకున్నారు. దర్గాలో పలువురు ముస్లిం పెద్దలతో కలిసి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, కాజీపేట తహసిల్దార్ భావు సింగ్, పలువురు ముస్లిం పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కమిటీ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే



ఐనవోలు, (జై భీమ్ న్యూస్)

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ ఆలయ అభివృద్ధితో పాటు దేవస్థానం వద్ద భక్తుల కు మెరుగైన వసతులను కల్పించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం చేసింది. పాలకమండలి చైర్మన్‌గా కమ్మగోని ప్రభాకర్ గౌడ్, సభ్యులుగా కూస చిరంజీవి, గడ్డం రేణుక, బరిగెల ఆనందం, నునవత్ కీమా, గుంటి కుమారస్వామి, దారం పూర్ణచందర్, బందెల వెంకన్న, బోయిని మహేందర్, బాలబోయిన రాజయ్య, మండల నర్సింహారెడ్డి, మాడూరి రాజు, సిరిమల్ల వెంకటలక్ష్మి, అర్చకులు పాతర్లపాటి రవీందర్ దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ అనిల్ ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారాణికి ముఖ్య అతిధిగా హాజరైన వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ ఈప్రాంతంలో ఎంతో పేరుగాంచిన దేవాలయంగా శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ఉందని భక్తులు స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో వస్తుంటారు కనుక భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రూపకలప్పన చేయాలని పాలకమండలి సభ్యులకు సూచించారు. గతంలో లాగా కాకుండా దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. తదనంతరం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ను కుర్చీలో కూర్చోబెట్టి శాలువాతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ ఛైర్మెన్ మార్నేని రవీందర్ రావు, ఆలయ ఈవోకందుల సుధాకర్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

**దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు**

**బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ**

హైదరాబాద్,ఆగస్ట్22(జై భీమ్ న్యూస్):

నగరాన్ని కలచివేసిన కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. 12 ఏళ్ల బాలికను హత్య చేసిన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు అనుమానితులపై దృష్టి సారించగా, సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పదవ తరగతి విద్యార్థి ఈ హత్యకు కారణమని తేలింది. అతడు దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి వెళ్లగా, ఆ సమయంలో బాలికను చూసి భయపడి ఆమెను హతమార్చినట్లు- విచారణలో వెల్లడైంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. సహస్ర హత్య వెనుక ఉన్న నిజం వెలుగులోకి రావడంతో, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనతో కూకట్‌పల్లి ప్రాంతం తీవ్ర కలకలం రేపింది. చిన్నారి హత్యకు కారణమైన నిందితుడు ఒక స్కూల్ విద్యార్థి కావడం స్థానికులను మరింత షాక్‌కు గురి చేసింది. ప్రస్తుతం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఆగస్టు 31నాటికి స్పోర్ట్స్ స్కూల్ పనులన్నీ పూర్తి కావాలి

**సెప్టెంబర్ మొదటి వారంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభించాలి**

**ఇక ఏమాత్రం ఆలస్యం చేయకూడదు**

**విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ఉండాలి**

**రాష్ట్రంలో బెస్ట్ స్పోర్ట్స్ స్కూల్ గా తయారు చెయాలి**

**క్రికెట్ స్టేడియం స్థల సేకరణకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలి**

**ఉనికిచర్ల వద్ద ఉన్న 22ఎకరాలు క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అనువైన స్థలం**

**అక్కడ క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి**

**దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాలి**

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

జై భీమ్ న్యూస్ హన్మకొండ

హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో సౌకర్యాల కల్పన, ప్రారంభోత్సవ ఏర్పాట్లపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేతృత్వంలో కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర ఉన్నతాధికారులతో కూడా కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 31వ తేదీ నాటికి హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలికంగా నిర్వహించనున్న స్పోర్ట్స్ స్కూల్ లో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కుడా కార్యాలయంలో హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో సౌకర్యాల కల్పన పై కుడా ఛైర్మన్ వెంకట్రాం రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్ లో చేస్తున్న సౌకర్యాలు, వాటి పనుల పురోగతి, స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభోత్సవం, ఏర్పాట్లు తదితర అంశాలపై ఎమ్మెల్యేలు, కలెక్టర్, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్, స్పోర్ట్స్, ఆర్ అండ్ బీ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మంచి వసతులు కలిగిన పాఠశాలగా ఉండాలని, వరంగల్ స్పోర్ట్స్ స్కూల్ బాగుందని విద్యార్థులు చాటిచెప్పే విధంగా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 31లోగా స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు సంబంధించిన అన్ని వసతులు, సౌకర్యాలు కల్పనకు సంబందించిన అన్ని పనులు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్ లో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ఆలస్యం చేయొద్దు అని అన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో స్పోర్ట్స్ స్కూల్ ను ప్రారంభించుకునే విధంగా ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. జేఎన్ఎస్ లో ఏర్పాటు చేసే స్పోర్ట్స్ స్కూల్ లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, స్పోర్ట్స్ విద్యార్థులకు వసతి, భవనాలకు రంగులు వేయడం, లైట్లు, తదితర ఏర్పాట్లను సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో శాశ్వత స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణానికి అన్నీ అనుకూలంగా ఉన్న భూములను త్వరగా గుర్తించాలని కలెక్టర్ స్నేహ శబరీష్ కు సూచించారు. హైదరాబాద్, ఇతర నగరాల్లోని స్పోర్ట్స్ స్కూల్స్ లో ఉన్న సౌకర్యాలు, సదుపాయాలను పరిశీలించాలన్నారు. వరంగల్ లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు, సౌకర్యాల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా ప్రాముఖ్యతను చూపిస్తున్నారని పేర్కొన్నారు. మడిపల్లి, ధర్మసాగర్ ఏరియాలలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలన్నారు. అలాగే క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు సంబందించి స్థలాన్ని వెంటనే గుర్తించాలని తెలిపారు. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల వద్ద ఉన్న 22ఎకరాలు క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అనువైన స్థలం అని వెల్లడించారు. ఆ స్థల సేకరణకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించెందుకు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, కూడా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వీలైనంత తొందరగా స్థల సేకరణ పూర్తి చేయాలనీ అన్నారు. దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నగరానికి అతి దగ్గరలో ఉన్న దేవునూరు గుట్టలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హామీ ఇచ్చారని తెలిపారు. దీనిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎకో టూరిజం డెవలప్ చేయడం ద్వారా ఆ ప్రాంతం మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా యువజన క్రీడాధికారి అశోక్ కుమార్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వర్షం పడినప్పుడు వరద తొలగింపు, సాధారణ సమయంలో నిరంతరంగా పూడిక తీత పనులు

**27 వేల చోట్ల చెత్త తొలగించిన హైడ్రా**

**810 చోట్ల నేలకొరిగిన చెట్ల తొలగింపు**

**నిరంతరాయంగా పనులు..లారీల కొద్దీ పూడిక తరలింపు**

జై భీమ్ న్యూస్ హైదరాబాద్

వర్షం పడినప్పుడు వరద తొలగింపు.. మిగతా సమయంలో పూడికను తొలగించడం పనులు నిరంతరాయంగా జరుగుతున్నాయి. వర్షాకాలం ఆరంభానికి ముందు నుంచి పూడిక తొలగింపు జరుగుతుండగా.. మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్‌లు అందుబాటులోకి వచ్చిన జులై 1వ తేదీ నుంచి హైడ్రా కార్యక్రమం మరింత వేగాన్ని అందుకుంది. ఇలా ఇప్పటి వరకూ 15665 క్యాచ్‌పిట్లను హైడ్రా క్లీన్ చేసింది. 359 కల్వర్టులలో పూడికను హైడ్రా తొలగించింది. 1670 చోట్ల నాలాల్లో చెత్తను బయటకు తీసి తరలించింది. ఇలా 4609 వాటర్ లాగింగ్ పాయింట్లను హైడ్రా క్లియర్ చేసింది. వీటికి తోడు.. వర్షాల వేళ 4974 ప్రాంతాల్లోపేరుకుపోయిన చెత్త ను తొలగించింది. ఇలా మొత్తం 27,272 చోట్ల చెత్త, పూడిక తొలగింపు పనులను జులై ఆరంభం నుంచి ఆగస్టు 21వ తేదీ వరకూ చేసింది. హైడ్రా బస్తీతో దోస్తీ కార్యక్రమాలను నిర్వహించి వరద కాలువలు, నాలాల పరిరక్షణలో వారిని కూడా భాగస్వామ్యం చేస్తోంది. నాలాల్లో చెత్త వేయకుండా పర్యవేక్షించాలని వారిలో చైతన్యం నింపుతోంది.

**810 పడిపోయిన చెట్లను తొలగించిన హైడ్రా..**

వర్షం పడిందంటే చాలు నగరంలో చెట్లు నేలకొరుగుతున్నాయి. రహదారులకు అడ్డంగా పడి వాహన రాకపోకలకు, విద్యుత్ సరఫరాకు అంతరాయంగా మారుతున్నాయి. జోరున వర్షం పడుతుండగానే పడిపోయిన చెట్లను తొలగించాల్సిన పరిస్థితి. ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడినప్పుడు హైడ్రా భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితులుంటే.. బైకులపై వెళ్లి చెట్టు కొమ్మలను కట్ చేసి తొలగించేలా హైడ్రా చర్యలు తీసుకుంది. జులై 1వ తేదీ నుంచి మొత్తం 810 చెట్లను తొలగించింది హైడ్రా. భారీ వృక్షాలు పడినప్పుడు డీఆర్ ఎఫ్ వాహనాలు రంగంలోకి దిగి తొలగిస్తాయి. వీటికి తోడు గణేష్ ఉత్సవాలు సందర్భంగా విగ్రహాలు తరలించినప్పుడు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను హైడ్రా తొలగిస్తోంది.

**తలాబ్ చంచలంలో చెత్త తొలగింపు..**

మలక్‌పేట, డబీర్‌పురా దర్వాజా దగ్గర గల గంగా నగర్ నాలలో భారీగా పోగైన చెత్తను హైడ్రా తొలగించింది. ఒకే రోజు 15 ట్రక్కుల చెత్త ఇక్కడి నుంచి తరలించారు. అల్వాల్, మల్కాజ్‌గిరి, కూకట్‌పల్లి, టోలిచౌకి, తలాబ్‌చంచలంలో పెద్దయెత్తున పూడిక తీత పనులు కొనసాగుతున్నాయి. జేసీబీ సహాయంతో నాలా రిటైనింగ్ వాల్ దగ్గర పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించారు. అమీర్‌పేట మైత్రి వనం వద్ద ఎగువ ప్రాంతాల నుంచి కొట్టుకువచ్చిన చెత్తను తొలగించే పని నిరంతరంగా సాగుతోంది. ఇక్కడ శాశ్వత పరిష్కారం దొరికే వరకూ ఈ ప్రక్రియను కొనసాగించి.. వరద నిలవకుండా చర్యలు తీసుకుంటోంది. టోలీచౌక్ ప్రాంతంలో బుల్కాపూర్ నాలాతో పాటు.. గౌరీశంకర్ బస్తీలో నాలాల క్లీనింగ్ దాదాపు పూర్తి కాగా.. పాతబస్తీలోని తలాబ్‌చంచలన్ ప్రాంతంలో నాలాలోని పూడికను తొలగించడం కొనసాగుతోంది. మొత్తమ్మీద ఈ ఏడాది వర్షాల వేళ చాలా వరకూ ప్రయాణికులకు, నివాసితులకు ఇబ్బందులు లేకుండా హైడ్రా జాగ్రత్త పడింది.




# పార్లమెంట్‌ను అపహాస్యం చేసిన కాంగ్రెస్

**సమావేశల్లో చర్చించకుండా కాలయాపన**

**వెంకయ్య నాయుడు పోటీ చేసినప్పుడు తెలుగు ప్రైడ్ గుర్తుకు రాలేదా**

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎంపి లక్ష్మణ్**

హైదరాబాద్,ఆగస్ట్22(జై భీమ్ న్యూస్) :

వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిశాయి. 21 రోజుల వాడివేడిగా సాగిన పార్లమెంట్ సమావేశాలు గురువారంతో ముగిసినట్లు- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ అలజడి, అల్లర్లు చేస్తూ.. ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా వ్యవహరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ద్వంద నీతి అవలంబించిందని విమర్శించారు. మణిపూర్, ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగాలని మొదట డిమాండ్ చేసిందని పేర్కొన్నారు. రాజ్యసభలో ఆపరేషన్ సింధూర్ చర్చలో పాల్గొనకుండా తోకముడిచిందని ఆయన ఎద్దేవా చేశారు. పదిహేను బిల్లులు ఉభయ సభల్లో ఆమోదం తెలిపితే ఒక్క చర్చలో కూడా కాంగ్రెస్ పాల్గొనలేదని తెలిపారు. చర్చలో పాల్గొనకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్‌కి ఎజెండా లేకుండా పోయిందని విమర్శించారు. పార్లమెంట్‌లో లేని చర్చకు ఆరోపణలతో రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. చరిత్మకమైన బిల్లులో కాంగ్రెస్ ఎక్కడ చర్చకు రాలేదని స్పష్టం చేశారు. జైల్లో అవినీతి నేతలు ఉండాలని బిల్లు పెడితే కాంగ్రెస్ నేతలు దాన్ని అడ్డుకొని బిల్లులు చించేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెడతామని చెప్పారు కానీ ఇప్పుడు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను భ్రమలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సదుర్శన్ రెడ్డి తెలుగు ప్రైడ్ అని రేవంత్ రెడ్డి అంటు-న్నారని లక్ష్మణ్ పేర్కొన్నారు. గతంలో పీవీ నరసింహారావును కాంగ్రెస్ ఎలా ఇబ్బంది పెట్టిందో చూశామని తెలిపారు. టి.అంజయ్యను ఏ విధంగా అవమానించారో ప్రజలకు తెలుసని చెప్పుకొచ్చారు. తెలుగు వారైనా వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పోటీ- చేస్తే అప్పుడు కాంగ్రెస్ ఎందుకు మద్దతు ఇవ్వలేదని ప్రశ్నించారు. తెలుగు వాడి ఆత్మగౌరవం కోసం ఆరోజు కి పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఆయనను రాజకీయాల్లో నైతిక విలువలు లేకుండా చేశారని కాంగ్రెస్ విమర్శించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎమర్జెన్సీ రోజుల్లో అధికారాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని ధ్వజమెత్తారు. పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ నైజం బయటపడిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి వారి వైఖరి మార్చుకోవాలని లక్ష్మణ్ హితవు పలికారు.

